వామ్మో.. కొండ చిలువ..

కుప్పం /గుడుపల్లె, డిసెంబర్ 13 ప్రభాతవార్త

ఓ వైపు తుఫాను దెబ్బకు జనం గజగజ లాడుతుంటే ఓ పెద్ద కొండ చిలువ ప్రత్యక్షమై ప్రజలకు మరింత గజగజలాడించింది. గుడుపల్లె మండల కార్యాలయం వెనుక భాగంలో ఉన్న పంట పొలాల్లో ఓ కొండ చిలువ వచ్చి పొలాల్లో శబ్దాలు చేసింది. ఇది గుర్తించి రైతులు అటవీ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే అటవీ అధికారులు సంఘటనా స్థలంకు చేరుకుని స్థానికుల సాయంతో కొండ చిలువను పట్టుకుని సమీపంలోని అటవీ ప్రాంతంలో వదిలేశారు. దీంతో జనం ఊపిరి పీల్చుకున్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

రెండు ద్విచక్రవాహనాలు ఢీ

ఒకరి మృతి - ముగ్గురికి గాయాలు

బంగారుపాళెం, డిసెంబర్ 13 ప్రభాతవార్త

చెన్నై - బెంగుళూరు జాతీయ రహదారి కొత్తపల్లి సర్వీసు రోడ్డు వద్ద మంగళవారం రాత్రి రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో ముగ్గురు గాయపడ్డారు. కరిడివారిపల్లెకు చెందిన దినేష్‌రెడ్డి, ఉదయ్, నరేష్‌లు ద్విచక్రవాహనంలో గ్రామానికి వెళుతుండగా సదకుప్పంకు చెందిన వంశీ మరో ద్విచక్రవాహనంలో వస్తూ ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన దినేషరెడ్డి మృతిచెందగా, ఉదయ్, నరేష్‌లను బంగారుపాళెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి అనంతరం మెరుగైన వైద్యంకోసం చిత్తూరు ఆసుపత్రికి తీసుకెళ్లారు. వంశీని చికిత్స నిమిత్తం అరగొండ అపోలో ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు బంగారుపాళెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరసింహారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ, ప్రవేట్ ఆసుపత్రులలో

ప్రసూతి మరణాలు జరగరాదు

ప్రసవ సమయంలో డెలవరీ ప్రోటోకాల్ తప్పనిసరి - తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి

తిరుపతిరూరల్, డిసెంబర్13 ప్రభాతవార్త:

ప్రభుత్వ, ప్రవేట్ హాస్పిటల్స్‌లో ప్రసూతి మరణాలు ఎట్టి పరిస్థితులలోను జరగరాదని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. గర్భిణీల ప్రసవ సమయాల్లో అన్ని హాస్పిటల్స్‌లో డెలవరీ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరములో జిల్లాలో జరిగిన ప్రసూతి మరణాలపై సంబంధిత కుటుంబ సభ్యులతో, చికిత్స అందించిన డాక్టర్లతో, అంగన్‌వాడీ, ఎ.ఎన్.ఎం., ఆశా వర్కర్లుతోను కలెక్టర్, వెటర్నల్ డెత్ సర్వేలన్స్ రెస్పాన్స్ కమిటీ అధ్యక్షుడు కె.వెంకట రమణారెడ్డి అధ్యక్షతన ఆడిట్ జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ చిన్నపాటి పొరపాటుకు తావులేకుండా ప్రసవ సమయంలో నియమావళి మేరకు వ్యై పరీక్షలు జరిపి, తల్లి, బిడ్డ క్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రభుత్వ, ప్రవేట్ ఆసుపత్రులలో జరిగే మాతృ మరణాలపై సంబంధిత బంధువులు వివరణ పరిగణలోకి తీసుకుంటామని, నిర్లక్ష్యం వహించినవారిపై తప్పనిసరి చర్యలు ఉంటాయన్నారు. జిల్లాలో గత జూన్ మాసం నుండి నవంబర్ వరకు దాదాపు 20వేల ప్రసవాలు జరిగితే 5మంది మరణించారని తెలిపారు. జీరో మరణాలే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గర్భవతి నుండి ఆమె ఆరోగ్యం కోసం అంగన్‌వాడీ పోషకాహారం అందించడం, ఎ.ఎన్.ఎం., ప్రతినెల ఆసుపత్రికి తీసుకువెళ్ళి పరీక్షలు నిర్వహించి రక్తహీనత లేకుండా చూడాలన్నారు. ఆశా వర్కర్లు సరైన సమయానికి చికిత్స అందిస్తున్నారా లేదా చూడటం, ఇతర రాష్ట్రాలకు వెళ్ళినవారితో మాట్లాడి వైద్యపరీక్షల రికార్డులు తెప్పించుకుని పి.హెచ్.సి. డాక్టర్‌కు చూపించి, పాటించాల్సిన సూచనలు ఎప్పటికప్పుడు తెలపాలన్నారు. ఒక మరణం జరిగితే ఆశా నుండి ప్రసవ సమయంలో ఉన్న డాక్టర్ వరకు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. నిర్లక్ష్యానికి తావు ఇవ్వరాదని, జీవితాలు అనే విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. ప్రవేట్ ఆసుపత్రుల్లో ప్రసూతి ప్రోటోకాల్ మేరకు అన్ని వసతులు డాక్టర్లు అందుబాటులో ఉండాలన్నారు. ప్రవేట్ హాస్పిటల్స్‌లో ప్రసవ సమయంలో ఇబ్బందులు తలెత్తితే ప్రభుత్వ హై రిస్క్ టీంకు సమాచారం అందించాలని సూచించారు. మరణించిన గర్భిణీల బంధువుల అభిప్రాయం మేరకు ఎవరి వద్ద తప్పు జరిగింది! అంగన్‌వాడీల నుండి పౌష్టిక ఆహారం అందకనా! ఎ.ఎన్.ఎం. ప్రతినెలా సరైన సూచనలు ఇవ్వకనా! అనేది రికార్డులలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మరణించిన 5మంది బంధువుల స్టేట్‌మెంట్‌ను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీలు, ఎ.ఎన్.ఎం.లు ప్రభుత్వ ఆసుపత్రులలో అందుతున్న వైద్యం, సౌకర్యాలను పేదలకు వివరించి, అవగాహన కల్పించి, ప్రభుత్వ హాస్పిటల్స్‌లో చికిత్స పొందేలా చూడాలన్నారు. గర్భవతులు ఆరోగ్యంగా వున్నా నిర్లక్ష్యం చేయకుండా తప్పకుండా వైద్య సేవలు పొందాలన్నారు. ఈ సమీక్షలో కమిటీ కన్వీనర్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీహరి, డిసిహెచ్ఓ ప్రభావతి, డిఐఓ శాంత కుమారి, డిపిఎంఓ శ్రీనివాసరావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ సుధారాణి, వికాస్, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ పార్థసారధి, నీలిమా, ప్రవేట్ హస్పిటల్స్ డాక్టర్లు పాల్గొన్నారు.

కాలువలు, చెరువులు, కల్వర్టుల వద్ద

మరింత అప్రమత్తం

- కలెక్టర్ హరినారాయణన్

వర్షాలపై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ హరినారాయణన్

చిత్తూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త:

మాండూస్ తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలకు జిల్లాలో ఎలాంటి నష్టాలు లేకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుండి కలెక్టర్ హరినారాయణన్ మంగళవారం జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్‌తో కలిసి మాండూస్ తుఫాను అనంతర పరిస్థితులు, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి వర్ష సూచన లేకపోయినా జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయని, వంకలు, వాగులు, చెరువుల వద్ద అప్రమత్తంగా వుండాలని ఆదేశించారు. ఎలాంటి వర్ష సూచన లేకపోయినా సోమవారం రాత్రి 9 మండలాల పరిధిలో 4 సెంమీ వర్షపాతం నమోదైందన్నారు. జిల్లాలో వర్షం ఎప్పుడు కురుస్తుందనే విషయం తెలియని పరిస్థితి నెలకొందని, వాగులు, వంకలు, చెరువుల్లో నీటి ప్రవాహం ఎప్పుడు పెరుగుతుందనే విషయం తెలియని పరిస్థితి నెలకొందన్నారు. మనిషి ప్రాణాలు అత్యంత విలువైనదని ఇలాంటి పరిస్థితుల్లో ఎవరు వంకలు, వాగులు దాటకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో ఇప్పటికీ 172 మంది ఆశ్రయం పొందుతున్నారని వీరు ఇళ్ళకు వెళ్ళే సమయంలో నిత్యవసర వస్తువులతో పాటు కుటుంబానికి అయితే రూ.2 వేలు, ఒక్కరే వుంటే రూ.వెయ్యి ఇచ్చి ఇళ్ళకు పంపాలన్నారు. అలాగే వరి, ధాన్యం కొనుగోలు చేయాలని, ముఖ్యంగా తడిసిన ధాన్యంను కొనుగోలు చేసి రైతులకు కనీస మద్దతు ధర తక్కువ కాకుండా చెల్లించాలని ఆదేశించారు.

పాడి రైతుకు శుభవార్త

చిత్తూరు డెయిరీ అమూల్‌కు అప్పగింత

చిత్తూరు విజయ పాల డెయిరీ

చిత్తూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త:

జిల్లాలోని పాడి రైతుల నోటిలో ప్రభుత్వం పంచదార పోసింది. దీర్ఘకాలికంగా మూతపడిన చిత్తూరు సహకార పాల డెయిరీని మళ్ళీ పునర్జీవం కల్పించడానికి ఆమూల్ సంస్థకు అప్పగిస్తూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగిన మంత్రి వర్గ సమావేశం నిర్ణయం తీసుకొంది. చిత్తూరు పాల డైరీని 99 సంవత్సరాల పాటు ఆమూల్ సంస్థకు లీజుకి ఇచ్చి ఆ సంస్థ ప్రభుత్వంకు ఏడాదికి ఒక కోటి రూపాయలు చెల్లించే విధంగా ప్రభుత్వం ఒప్పందం చేసుకొంది. అలాగే ఆమూల్ సంస్థ రోజుకు 4 లక్షల లీటర్ల పాల సేకరణకు ప్రభుత్వం నుండి అనుమతి పొందింది. సహకార రంగంలో బలోపేతం చేయడంలో భాగంగా 1965 సంవత్సరంలో చిత్తూరు విజయ పాల డైరీని ఏర్పాటు చేశారు. దేశంలోనే గుజరాత్ రాష్ట్రంలోని ఆనంద్ మిల్క్ యూనియన్ లిమిటెడ్(ఆమూల్) తరువాత రెండవ అతి పెద్ద పాల కార్మాగారంగా చిత్తూరు సహకార డెయిరీ ఖ్యాతి గడించింది. ఈ క్రమంలో చిత్తూరు విజయ పాల డెయిరీ అప్పటి పాలకవర్గాలతో పాటు కార్మికులు తీసుకొన్న అనాలోచిత నిర్ణయాలతో 2001 సంవత్సరంలో ఇది మూత పడింది.

చిత్తూరు విజయ పాల డెయిరీని పునఃప్రారంభించాలని పాడి రైతులు ఉద్యమాలు చేపట్టడంతో 2008 సంవత్సరంలో దీనిని పాక్షికంగా పునరుద్ధరించడానికి చర్యలు తీసుకొన్నారు. అయితే ప్రైవేటు డెయిరీల పోటీకి చిత్తూరు విజయ డెయిరీ తట్టుకోలేకపోవడంతో 2015 సంవత్సరంలో మళ్ళీ డెయిరీ మూతపడింది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు డైరీని పునఃప్రారంభించడానికి చర్యలు చేపట్టినా డెయిరీ వున్న అప్పులు, తుప్పు పట్టిన మెషనరీ, కార్మికుల సమస్యలతో ముందడుగు పడలేదు. ఈ క్రమంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి సిఎంగా బాధ్యతలు స్వీకరించిన జగన్మోహన్‌రెడ్డి చిత్తూరు పాడి రైతులను ఆదుకోవడానికి విజయ డైరీని పునఃప్రారంభించాలని నిర్ణయించి సమగ్ర నివేదికను అందించాలని కలెక్టర్ హరినారాయణన్‌ను ఆదేశించారు. ఈ మేరకు కలెక్టర్ హరినారాయణన్ రాష్ట్ర డైరీ నిర్వాహకులతో కలిసి డైరీ పునఃప్రారంభించడానికి చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక అందించింది. ఈ మేరకు ప్రస్తుతం చిత్తూరు విజయ పాల డైరీని ఆమూల్ సంస్థకు అప్పగించి పునఃప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

వైభవంగా ఏడు గంగమ్మలకు సారె!

ఇంటింటా పసుపు నీళ్ళు సమర్పణ

శ్రీకాళహస్తి,డిసెంబర్ 13 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలో నిర్వహించే ఏడు గంగమ్మల జాతరకు సంబంధించి మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు అంగరంగ వైభవంగా సారె బహూకరణ నిర్వహించారు. ప్రతి ఏడాది దేవస్థానం నుంచి ఏడు గంగమ్మలకు సారె బహూకరించే సంప్రదాయం ఉంది.ఈ నేపథ్యంలో ఈ ఏడాది శ్రీకాళహస్తీశ్వరా లయానికి సంబంధించి ధర్మకర్తల మండలి ఉండటంతో చైర్మెన్‌అంజూరు తారక శ్రీనివాసులు చొరవ తీసుకొని ఆది నుంచి జాతర కమిటి నిర్వాహాకులతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేపట్టారు. అంతేకాక జాతర నిర్వహణలో దేవస్థానం కీలకమైంది.

కన్నుల పండువగా సారె . ..

శ్రీకాళహస్తిలో నిర్వహించే ఏడు గంగమ్మల జాతరకు సంబంధించి మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు అంగరంగ వైభవంగా సారె బహూకరణ నిర్వహించారు.ఆలయంలోని అలంకార మండపంలో గంగమ్మలకుఅందించే సారెను సిద్ధం చేసారు.శాసనసభ్యుడు బియ్యపు మధుసూధరెడ్డి దంపతులు హాజరు కాగా ఏర్పాట్లను ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు.ఆలయ ప్రధానార్చకులు సంబంధం, కరుణాకర్ గురుకుల్స్ పూజలు నిర్వహించారు.ఆలయ పౌరోహితులు అర్థగిరి స్వామి వేద మంత్రాలు పఠిస్తుండగా శాస్త్రోక్తంగా సారె ఊరేగింపు ప్రారంభించారు. శివయ్య గోపురం నుంచి రాజగోపురం ద్వారా తేరువీధిలోకి ప్రవేశించింది.సారె తీసుకెళుతున్న అతిధుల కాళ్ళకుఇంటింటా భక్తులు పసుపు నీళ్ళను సమర్పించారు. ఓ వైపు భక్తులు మొక్కులు తీర్చుకుంటుండగా భక్తి శ్రద్ధలతో అతిధులు సారెను ఆయా గంగమ్మలను సమర్పించుకుంటూ ముత్యాలమ్మగుడివీధిలోనిఏడు గంగమ్మలు నిల్చు స్థలంలో సారెను సమర్పించారు. అక్కడ అతిధితులకు పోలసామి స్వర్ణమూర్తి సారధ్యంలో స్వాగతం పలికారు.సారెకు ముందు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా డివైయస్‌పి విశ్వనాధం,సిఐ అంజూయాదవ్ పర్యవేక్షించారు.ట్రాపిక్‌కు అంతరాయం లేకుండా ట్రాపిక్‌ను రియాజ్ వారి సిబ్బందిపర్యవేక్షించారు.బోర్డుచైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,సభ్యులు కొండూరు సునిత, సుమతి, జయశ్యాం,వైకాపాకుచెందిన కొండూరునరసింహారాజు లక్ష్మీపతి,రవి,చంద్రరాజు,కోళ్ళూరు హరినాయుడు,రమణయ్యనాయుడు,చింతామణి పాండు పాల్గొన్నారు. ఆలయాధికారులు ఇఓ వికె సాగర్‌బాబు, డడెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎసి మల్లికార్జున్ ప్రసాద్,టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు రాజు, హరియాదవ్ తదితరులు పర్యవేక్షించారు.

శ్రీనివాససేతు పనులు త్వరగా పూర్తిచేయాలి

టిటిడి ఇఓ ధర్మారెడ్డి

తిరుపతి,డిసెంబర్ 13ప్రభాతవార్త:

తిరుపతిలో మూడవదశలోనిర్మాణంలో ఉన్న శ్రీనివాససేతు పనుల్లో 60 మీటర్ల స్టీల్‌గర్డర్‌లను జనవరి ఆఖరుకు పూర్తిచేయాలని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం టిటిడి పరిపాలన భవనంలో తిరుపతి జెఇఓలు వీరబ్రహ్మం, సదాభార్గవి, నగరపాలకసంస్థ కమిషనర్ అనుపమఅంజలి, సిఇ నాగేశ్వరరావు, నగరపాలక ఎస్ఇ మోహన్,ఆప్కాన్స్ సిబ్బందితో కలసి సమీక్షించారు. పాదచారులు సులభంగా నడిచేందుకు వీలుగా ఫేవ్‌మెంట్ కాలువలు పూర్తిచేయాలన్నారు.

డిఎస్‌పి కార్యాలయం ఎదుట

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

చిత్తూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త:

న్యాయం కోసం కాణిపాకం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన అతనకు పోలీసులు అన్యాయం చేశారని ఆవేదన చెందిన ఓ వ్యక్తి చిత్తూరు డిఎస్‌పి కార్యాలయం ఎదుట ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. కాణిపాకంకు చెందిన అనిల్‌కుమార్ అదే గ్రామంలో ఓ వ్యక్తి వద్ద చీటి వేశాడు. చీటీ డబ్బులు అతను అనికుమార్‌కు చెల్లించకపోవడంతో తనకు న్యాయం చేయాలని కాణిపాకం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశాడు. అయితే కాణిపాకం పనోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు కానిస్టేబుళ్ల తనకు న్యాయం చేయకుండా ప్రత్యర్థికి సహకరించడంతో ఈ విషయాన్ని చిత్తూరు డిఎస్‌పి శ్రీనివాసమూర్తికి ఫిర్యాదుచేయాలని మంగళారం వచ్చాడు. డిఎస్‌పి శ్రీనివాసమూర్తి నగర పోలీసులతో సమావేశంలో వుండడంతో అనిల్‌కుమార్ ఆవేశానికి లోనై పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసులు అతనిని చికిత్స నిమిత్తం హుటాహుటిన చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ విషయమై డిఎస్‌పి శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ చిత్తూరు వెస్ట్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులురెడ్డిని ఈ ఘటనపై విచారించి అనిల్‌కుమార్‌కు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు.

ఏడాది తిరగకముందే షార్‌కు 5వ ఎస్ఐ

శ్రీహరికోట (తడ), డిసెంబర్ 13 ప్రభాతవార్త

భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటకు ఏడాది తిరగకముందే 5వ ఎస్ఐ నియామకం జరిగింది. ఎంతో కీలకమైన ఈ పోలీస్‌స్టేషన్‌కు పదేపదే ఎస్ఐలను మారుస్తుండటం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల షార్ నుంచి ప్రయోగిస్తున్న రాకెట్ల సంఖ్య పెరిగినట్లే ఇక్కడ విధులు నిర్వహించడానికి వచ్చే ఎస్ఐల సంఖ్య కూడా పెరుగుతుందని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం షార్ ఎస్ఐగా ఉన్న జిలానిబాషాను వెంకటగిరికి బదిలీ చేసి, పెళ్లకూరులో పనిచేస్తున్న మనోజ్‌కుమార్‌ను శ్రీహరికోట ఎస్ఐగా నియమించారు. మనోజ్‌కుమార్ గతంలో కూడా షార్ ఎస్ఐగా కొన్ని నెలలు పనిచేసి వెళ్లారు. ఇక 2021 డిసెంబర్‌లో శ్రీహరికోట ఎస్ఐగా పనిచేస్తున్న రమ్యను బదిలీ చేసి డిసెంబర్ 27న రోజాలతను నియమించారు. ఆమె పట్టుమని రెండు నెలలు కూడా పనిచేయకముందే ఫిబ్రవరి 10న బదిలీ అయ్యారు. అప్పట్లో దొరవారిసత్రంలో పనిచేస్తున్న తిరుమలరావును షార్ ఎస్ఐగా నియమించారు. ఆయన కూడా కేవలం రెండు నెలలు తిరగకముందే బదిలీ అయిపోయారు. ఏప్రిల్ 4న జిలానిబాషా షార్‌కు ఎస్ఐగా వచ్చారు. ఆయన 8 నెలలు పనిచేసి ప్రస్తుతం బదిలీ అయ్యారు. నూతన ఎస్ఐ మనోజ్‌కుమార్ ఎన్ని రోజులు పనిచేస్తారన్నది ప్రశ్న. జాతీయ రహదారిపై ఉన్న పోలీసుస్టేషన్లలో ఏళ్లపాటు పనిచేసే ఎస్ఐలు షార్‌కు వచ్చీరాగానే ఏదో విధంగా వెళ్లిపోతున్నారని కొందరు అంటున్నారు. ముఖ్యంగా సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో ఎక్కువ పోలీసుస్టేషన్లు జాతీయ రహదారిపైనే ఉంటాయి. ఇక్కడ పనిచేసే అధికారులు బదిలీ కాకుండా చూసుకుంటారు. ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి బదిలీ కావాలని కోరుకుంటారు. ఇందుకు జిల్లాపై కాకుండా జిల్లాస్థాయి దాటి రాష్ట్రస్థాయి రాజకీయ నేతలను కూడా ప్రసన్నం చేసుకుంటారన్న గుసగుసలున్నాయి. అయితే శ్రీహరికోట పోలీసుస్టేషన్‌ను చిన్నచూపు చూస్తున్నట్లు పలువురు విమర్శిస్తున్నారు. ఇది కేవలం రాకెట్ ప్రయోగ కేంద్రం మాత్రమే కాకుండా సమీపంలోని పులికాట్ తీరం కూడా విస్తరించి ఉంది. షార్‌తో పాటు సూళ్లూరుపేట మండలానికి చెందిన 16 గ్రామాలు ఈ పోలీసుస్టేషన్ పరిధిలోకి వస్తాయి. ఇటీవల పులికాట్‌లో వానపాముల అక్రమ రవాణా, అటవీ సంపద పరిరక్షణ, వన్యప్రాణి విభాగానికి రక్షణ వంటి విధులు కూడా శ్రీహరికోట పోలీసులు చేస్తుంటారు. అయితే ఇతర పోలీసుస్టేషన్లలాగా ఆదాయ వనరులు తక్కువ కావడంతో ఇక్కడ పనిచేసేందుకు పెద్దగా ఉత్సాహం చూపించడం లేదని వచ్చిన అధికారులు వచ్చినట్లే వెళ్లిపోతున్నారని వేరే చెప్పక్కర్లేదు. తిరుపతి జిల్లా ఉన్నతాధికారులు ఈ సమస్యను గమనించి జిల్లా మారిన తర్వాత అయినా ఫుల్‌టైమ్ ఎస్ఐని షార్ పోలీసుస్టేషన్‌లో ఉండేలా చూడాలని తీరప్రాంత ప్రజలు కోరుతున్నారు.

కానుకల తట్ట వద్దన్నందుకు స్వామి సేవను ఆపేశారు

ఆరుగురికి మెమోలు జారీ

కాణిపాకం, డిసెంబర్ 13 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం ప్రధాన ఆలయం అనుబంధ ఆలయమైన శ్రీవీరాంజనేయస్వామి ఆలయంలో ప్రతి మంగళవారం స్వామివారికి జరిగే ప్రత్యేక అభిషేకంను నిర్వహించకుండా ఆలయ అర్చకులు నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంఘటన మంగళవారం వెలుగు చూసింది. ఆలయం వద్ద కానుకల తట్ట పెట్టవద్దన్నందుకే స్వామివారికి నిర్వహించే అభిషేకం సేవను నిర్వహించకుండా నిలిపివేసినట్లు ఆలయ అర్చకులపై ఆరోపణలు రావడంతో దేవస్థానం అధికారులు సంభందిత అర్చకులు, ఆలయంలోని అధికారులకు మంగళవారం మెమోలు జారీ చేశారు. ఆలయ అధికారుల సమాచారం మేరకు వివరాలిలావున్నాయి. కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం ప్రధాన ఆలయం అనుబంధ ఆలయంగా శ్రీవీరాంజనేయస్వామి వారి ఆలయం వుంది. ఈఆలయంలో ఒక ప్రధాన అర్చకులు, ఒక ముఖ్య అర్చకులు, ఒక పరిచారిక అర్చకులు షిఫ్ట్‌ల వారిగా ఉదయం నుండి రాత్రి వరకు విధులు నిర్వమిస్తుంటారు. ఈసందర్భంగా ఆలయంలో విధులు నిర్వహించే అర్చకులు భక్తుల నుండి హారతిపళ్ళెం ద్వారా కానుకలను స్వీకరిస్తుంటారు. అయితే దేవాదాయశాఖ నిబంధనల మేరకు భక్తుల నుండి హారతిపళ్ళెం ద్వారా కానుకలను స్వీకరించకుండా ఆలయ అధికారులు సోమవారం నుండి కట్టడి చర్యలు చేపట్టారు. ఈనేపథ్యంలో ఆలయంలో పనిచేసే ముఖ్య అర్చకుడు, పరిచారిక అర్చకుడు ప్రతి మంగళవారం ఆలయంలో స్వామివారికి ఉదయం 6 నుండి 7 గంటల మధ్య నిర్వహించే ప్రత్యేక అభిషేకంను నిర్వహించకుండా నిలిపివేసినట్టు ఆరోపణలున్నాయి. ఈవిషయాన్ని ఆలయంలో పనిచేసే టెంపుల్ ఇన్స్‌పెక్టర్, సూపరెండెంట్ తెలుసుకుని ప్రశ్నించగా అర్చకుల నుండి సరైన సమాధానం రాకపోవడంతో ఆలయ ఈఓ దృష్టికి తీసుకెళ్ళారు. ఆలయంలో పనిచేసే అర్చకులు స్వామివారికి జరిగే నిత్య కైంకర్యాలను సక్రమంగా నిర్వహించకుండా నిలిపివేయడంతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి.

ఈనేపథ్యంలో జరిగిన సంఘటనపై సమగ్ర విచారణలో భాగంగా వీరాంజనేయస్వామి ఆలయంలో విధులు నిర్వహించే ఒక ముఖ్య అర్చకుడు, పరిచారిక అర్చకుడితో పాటు ఆలయ ఏఈఓ, సూపరెండెంట్, ఇద్దరు టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లకు మెమోలు జారీ చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.ఈ సంఘటనపై 24 గంటల లోపు వివరణ ఇవ్వాలని అందులో పేర్కొన్నట్లు తెలుస్తోంది. వారి నుండి సంజాయిషీ అందిన అనంతరం తదుపరి చర్యలకు ఆలయ అధికారులు ఉపక్రమించనున్నారు. గత కొంత కాలంగా దేవస్థానంను వరుస వివాదాలు చుట్టు ముడుతున్నాయి. ఈవరుస వివాదాలు దేవస్థానం ప్రతిష్టలను దెబ్బతీస్తున్నాయని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నాణ్యతాప్రమాణాలు పాటించి లక్ష్యాలను నెరవేర్చాలి

కలెక్టర్ హరినారాయణన్

చౌడేపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త

నాడు-నేడు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. మండూస్ తుఫాన్‌తో నిండి మొరవ పోతున్న కాటిపేరి పెద్దచెరువును సందర్శించి, అక్కడి రైతులతో సంభాషించారు. దెబ్బతిన పంటలను అడిగి తెలుసుకొన్నారు. అదే విధంగా

కాటిపేరి, చౌడేపల్లి ఉన్నతపాఠశాలల్లో జరుగుతున్న నాడు- నేడు పనులను పరిశీలించారు. పాఠశాలలో బాలికలు ఎక్కువగా వున్నారనీ, వారికి సరిపడా మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పలడుతున్నారని చౌడేపల్లి ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈశ్వర్‌రెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళగా ఆయన మరుగుదొడ్లను అప్పటికప్పుడే మంజూరు చేసారు. ఆర్‌డిఓ శివయ్య, ఎంపిపి గాజుల రామ్మూర్తి,జడ్పీటీసీ నడింపల్లి దామోధర్‌రాజు, ఎంపిటీసీ శ్రీరాములు, తహశీల్దార్ మాధవరాజు, ఎంపిడిఓ సుధాకర్, ఆయా గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అధికారులచే దెబ్బతిన్న పంటల పరిశీలన

కుప్పంరూరల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త

మాండస్ తుఫాను ధాటికి మండలంలో దెబ్బతిన్న పంటలను మంగళవారం వ్యవసాయ అధికారిణి అమృతవల్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండలంలోని వానగుట్టపల్లి వద్ద నేలవాలిన వరిపంటను పరిశీలించారు.మండలంలో ఆరు ఎకరాల మేర వరిపంట నాశనమైనట్లు ఎఒ తెలిపారు. అలాగే మొక్క జొన్న పది ఎకరాల్లో దెబ్బతిన్నట్లు నివేదికలు అందాయన్నారు. పంటల్లో చేరిన నీటి తరలింపుకు రైతులు చర్యలు తీసుకోవాలన్నారు. కోతదశలో ఉన్న వరి గాలులకు పడిపోయినట్లయితే వరి మోపులు ఓ చోటకు చేర్చి కట్టగా కట్టి కాపాడాలన్నారు. కార్యక్రమంలో ఎఒ, ఔరంగ్, విఎఎలు పాల్గొన్నారు.

కుప్పం వైకాపా సోషియల్ మీడియా కన్వీనర్‌గా జగన్

కుప్పంరూరల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త

కుప్పం మండలం '(రూరల్) వైకాపా సోషియల్ మీడియా కన్వీనర్‌గా కంగుంది పంచాయతీకి చెందిన ఎ.జగన్‌ను నియమిస్తూ ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ మండలంలో పార్టీ అభివృద్ధికితనవంతుశక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినఎమ్మెల్సీ భరత్,మండలకన్వీనర్‌హెచ్‌ఎంమురుగేష్‌లకుకృతజ్ఞతలుతెలిపారు

మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నారే సోమశేఖర్

బంగారుపాళ్యం, డిసెంబర్ 13 ప్రభాతవార్త:

బంగారుపాళ్యం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నారే సోమశేఖర్ నియమితులయ్యారు. ఇతను మండలంలోని మొగిలీశ్వరపాళెంకు చెందిన వ్యక్తి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి విధేయతగా వుంటూ పార్టీ అభివృద్ధికి ఆయన కృషి చేశారు. అలాగే వైస్ ఛైర్మన్‌గా బంగారుపాళ్యంకు చెందిన ఎస్.సర్ధార్ నియమితులయ్యారు. ఇతను వైఎస్ఆర్‌సిపి మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగాపార్టీకిసేవలుఅందిస్తున్నారు. అలాగేసభ్యులుగాహరి బాబు,ప్రియ, జయకుమార్, ఈశ్వర్‌రెడ్డి, గుణశేఖర్,రెడ్డమ్మ, శిల్ప, కృష్ణమూర్తి, రామచంద్రయ్య, చంద్రిక, రాధిక, ముబీనా, రేవతిలు నియమితులయ్యారు.

ఎస్టీలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన జనసేన నాయకులు

పాలసముద్రం, డిసెంబర్ 13 ప్రభాతవార్త:

మండలంలోని మణిపురం సన్నగుంట ఎస్టీ కాలనీ వాసులకు మంగళవారం జిడినెల్లూరు జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జీ డాక్టర్ యుగంధర్ పొన్న ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో నిరాశ్రయులై పునరావాస కేంద్రాల్లో తల దాచుకొన్న ఎస్టీలకు సహాయం అందించాలని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశం చడంతో ఈ మేరకు వారికి నిత్యవసర వస్తువులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే ఎస్టీ కాలనీలో అర్హులైన వారికి అధికారులు రేషన్‌కార్డులు, ఆధార్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, మండల జనసేన అధ్యక్షుడు లతీష్, ఉపాధ్యక్షుడు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పునరావాస బాధితులకు బియ్యం, కందిపప్పు పంపిణీ

పాలసముద్రం, డిసెంబర్ 13 ప్రభాతవార్త:

మాండూస్ తుఫాను ప్రభావంతో నిరాశ్రయులైన మండలంలోని మణిపురం సన్నగుంట ఎస్టీ కాలనీ, వనదుర్గాపురం ఎస్టీ కాలనీ పరిధిలోని 20 కుటుంబాలకు మంగళవారం తహసిల్దారు బాబు 25 కేజీల బియ్యం, ఒక కేజీ కందిపప్పు, ఒక లీటరు నూనె, ఒక కేజీ ఉల్లిపాయలు, ఒక కేజీ ఉల్లగడ్డలను పంపిణీ చేశారు. తుఫాను కారణంతో మణిపునం సన్నగుంట ఎస్టీ కాలనీలో 14 కుటుంబాలు, వనదుర్గాపురం ఎస్టీ కాలనీలో 6 కుటుంబాలు నిరాశ్రయులై పునరావాసం పొందారు.ఎంపిడిఓ విద్యావతి, విఆర్‌ఓలు శ్రీనివాసులు, తంగరాజు, సర్పంచ్ నరసింహరాజులతో కలిసి తహసిల్దారునిత్యవసరాలను అందజేశారు.

సిఎం జగనన్న సంక్షేమ పథకాలు ప్రజల్లో బలంగా తీసుకెళ్లాలి

- చిత్తూరు ఎమ్మెల్సీ భరత్

కుప్పం, డిసెంబర్ 13 ప్రభాతవార్త

మూడున్నర ఏళ్లుగా సిఎం జగనన్న అమలు చేస్తున్న నవరత్నాలు పథకాలతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో బలంగా తీసుకెళ్లాలని చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ సూచించారు. మంగళవారంస్థానిక ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ పరిధి1-4వార్డుల కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఎఎన్ఎం, ఆశ వర్కర్లు, నేతలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడారు. కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధికిసిఎంవైఎస్‌జగన్మోహన్‌రెడ్డి గతంలో ఇచ్చినహామీ మేరకు 66 కోట్లను మంజూరు చేశారన్నారు. ఈనిధులతోమున్సిపల్‌పరిధిలోని25వార్డుల్లోరెండుకోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. వీటితో పాటు నాడు - నేడు పథకంతో పాఠశాలల ఆధునీకరణ, సచివాలయాలు, ఆర్‌బికెల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు.వచ్చే జనవరి నుంచి పింఛను నగదు సైతం రూ.2750లకు పెంచడం జరుగుతుందన్నారు సమావేశంలో రిటైర్డ్ ఐజి ఎంకె సింగ్, కమీషనర్ రవిరెడ్డి, టౌన్‌బ్యాంక్ ఛైర్మన్ భాగ్యరాజ్, సలహాదారు ఆర్. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులపై పని ఒత్తిడి తగ్గించాలి

కుప్పం, డిసెంబర్ 13 ప్రభాతవార్త

గ్రామ రెవెన్యూ అధికారులు, సహాయకులపై పని ఒత్తిడి తగ్గించాలని నియోజకవర్గ విఆర్వోల సంఘ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడు, కుప్పం మండల అధ్యక్షుడు వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం ఎపి రెవెన్యూ అధికారుల సంఘం పిలుపుమేరకు వివిధ డిమాండ్లు పరిష్కరించాలని నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ పని ఒత్తిడితో మృతి చెందిన వీఆర్వోల కుటుంబాలకు న్యాయం చేయడంతో పాటు వారి కుటుంబీకులకు కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. అలాగే 25లక్షల ఆర్థికసాయం అందించాలన్నారు. ఎవరైనా ఉద్యోగులు మృతి చెందితే వెంటనే వారికి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రీసర్వేకు గడువు పొడిగించాలన్నారు. గ్రేడ్2విఆర్వోలుగా పనిచేస్తున్న 3795మందికి వెంటనే పే స్కేల్ మంజూరు చేయాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిటి దేవరాజుకు అందించారు. కార్యక్రమంలో కృష్ణమూర్తి, వెంకటేష్, విఆర్వోలు పాల్గొన్నారు.

బంగారు దుకాణాలపై తూనిక,కొలతల శాఖ అధికారుల దాడులు

పలమనేరు,డిసెంబరు 13,ప్రభాతవార్త:

పలమనేరులోబంగారుదుకాణాలపైతూనిక,కొలతలశాఖఅధికారులుమంగళవారందాడులు చేపట్టారు. పట్టణంలో20కి పైగా బంగారు దుకాణాలు ఉంటే అధికారులు దాడులను ముందుగా గుర్తించిన10ల సంఖ్యలో బంగారు దుకాణాలు నిర్వహకులు తాళాలు వేసి వెళ్లిపోవడం జరిగింది. అయినప్పటికి పలు దుకాణాలలో అధికారులు తూనిక యంత్రాలను పరిశీలించారు.ఈ మేరకు పట్టణంలోని 3దుకాణాలలో తూనిక యంత్రాలలో చిన్నపాటి వ్యత్యాసాలు ఉండడంతో నిర్వాహకులకు జరిమానా విధించారు.

లయన్స్‌క్లబ్‌చే రోగులకు పండ్లు పంపిణీ

కుప్పంరూరల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త

కుప్పం లయన్స్ క్లబ్ అధ్వర్యంలో స్థానిక ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌ను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డా॥ మహేష్ మాట్లాడుతూ వారం రోజులుగా తుఫాను కారణంగా బయటకు రాలేక రోగులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వారికి అల్పాహారాన్ని తమవంతుగా అందించామన్నారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటర్ పిజి సెల్వం, కోశాధికారి సెంథిల్‌కుమార్, డైరెక్టర్ లెనిన్, నర్సింగ్ సూపరింటిండెంట్ రమ్య, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

జిల్లా టెన్నిస్ వాలీబాల్ జట్టు ఎంపిక

చిత్తూరురూరల్, డిసెంబరు 13 ప్రభాతవార్త:

బిఎన్ఆర్ పేట ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా టెన్నిస్ వాలీబాల్ బాల. బాలికల జట్టు ఎంపికను ఈ నెల 15వ తేది 10గంటలకు నిర్వహిస్తున్నట్లు పాఠశాల హెచ్ఎం మురళీకిష్ణ, సంఘ చైర్మెన్, అధ్యక్ష, కార్యదర్శులు జోసప్ పి జాయ్, నూరు, సాంబశివరావులు తెలిపారు. మిని, యూత్, సీనియర్స్ బాల బాలికల జట్టు ఎంపిక నిర్వహిస్తున్నట్లు, మినీలో పాల్గొనే వారు 1-1-2009 తర్వాత, యూత్ జట్టుకు విద్యార్థులు 1-1-2001 తర్వాత జన్మించిన వారు, సీనియర్స్ జట్టుకు 18సంవత్సరాలు పైబడిన వారు అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 17, 18 తేదిలలో కర్నూల్ జిల్లాలో నిర్వహించే 9వ రాష్ట్రస్థాయి ఎంపికల్లో పాల్గొంటారన్నారు.

రాష్ట్రీయ సేవాశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ

చిత్తూరురూరల్, డిసెంబరు 13 ప్రభాతవార్త:

పట్టణంలోని రాష్ట్రీయ సేవాశ్రమంలోని వృద్ధులకు గుడిపాల ఎంపిటిసి, మండల విప్ గోళ్లహరిప్రసాద్ చౌదరి జన్మదినోత్సవంను పురస్కరించుకొని ఆయన కుటుంబసభ్యులు పండ్లు, స్వీట్స్ పంచిపెట్టారు. అనంతరం కలెక్టరేట్ వద్ద నున్న వికలాంగుల పిల్లలకు బుక్స్, స్వీట్ పంచారు. అలాగే ఆయనకు పలువురు అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతి నెల జీతాలు ఆలస్యం

- తీవ్రంగా ఖండించిన స్కూల్ అసిస్టెంట్ల సంఘం

చిత్తూరురూరల్, డిసెంబరు 13 ప్రభాతవార్త:

ప్రతి నెల జీతాలు ఆలస్యంగా చెల్లించడాన్ని స్కూల్ అసిస్టెంట్ల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు నరోత్తమరెడ్డి, ప్రధానకార్యదర్శి చింతల సుబ్బారావులు తీవ్రంగా ఖండించారు. ప్రజల అవసరాలు తీరుస్తున్న ప్రభుత్వం రాష్ట్ర ఉద్యోగుల బాగోగులు కూడా చూడాలని సవతి ప్రేమ చూపించడం సరికాదన్నారు. ప్రతినెల 1వ తేది ఉద్యోగులకు జీతం అందే విధంగా బడ్జెట్‌లో కేటాయింపులు సరిచూసుకోవాలని కోరారు.

పైమాఘం ఎస్సీవాడలో ఉచిత వైద్యశిబిరం

తవణంపల్లె, డిసెంబర్ 13 ప్రభాతవార్త:

మండలంలోని అరగొండ గ్రామ పంచాయతీ ఎస్సీవాడలో మంగళవారం మండల వైద్య ఆరోగ్యశాఖ అధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించి రోగులకు వైద్యసేవలందించారు. పైమాఘం ఎస్సీవాడలో బహుదానది ఒడ్డున వున్న ప్రజల కోసం ప్రత్యేక వైద్య శిభిరాన్ని నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లుదొరై ప్రశాంత్ కుమార్, సీహెచ్ఓ వెంకటరమణ, సూపర్‌వైజర్ రాజశేఖర్, ఎంఎల్‌హెచ్‌పీ మానస, వైద్య సిబ్బంది సుబ్రమణ్యంరెడ్డి, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఎంపి మిధున్‌రెడ్డిని కలసిన మార్కెట్ కమిటీ చైర్మన్

-అభివృద్ధి పనులపై సమీక్ష

పలమనేరు,డిసెంబరు 13,ప్రభాతవార్త:

పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి మంగళవారం ఢిల్లీలోఎంపిమిధున్‌రెడ్డినుకలవడంజరిగింది .ఈ మేరకుస్థానిక నాగ మంగ ళంవద్ద33ఎకరాల స్థలంలో ఏర్పాటు కానున్న మార్కెట్ కమిటీకి సంబం దించి సిఎఫ్ఎంఎస్ పెండింగ్ బిల్లులు,వి.కోట శివునికుప్పంనందు8.09 ఎకరాలలో ఏర్పాటు కానున్న మార్కెట్ యార్డు నిర్మాణం,పెద్దపంజాణి మండలంలోనిరాయలపేటఉపమార్కెట్‌యార్డులో 11.53 ఎకరాలలో వాణిజ్యసముదాయం,మామిడి, టమో టదుకాణాలనిర్మాణంఅంశాలు,అభివృద్ధి పనులపై మార్కెట్ కమిటీ చైర్మన్ ఎంపితో సమీక్షించారు.

తుఫాను నిర్వాసితులకు ప్రభుత్వ సాయం పంపిణీ

తవణంపల్లె, డిసెంబర్ 13 ప్రభాతవార్త:

మాండూస్ తుఫాన్ పునరావాస కేంద్రాల్లోని నిర్వాసితులకు మంగళవారం ప్రభుత్వం తరపున నిత్యావసర సరుకులు, ఆర్థికసాయంను అధికారులు అందజేశారు. మాండూస్ తుఫాన్ నేపథ్యంలో ముందు జాగ్రత్తగా మండలంలోని అరగొండలోని సంతగేటులో వున్న 8 కుటుంబాల వారిని స్థానికంగా వున్న చర్చ్‌లో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి అక్కడకు తరలించారు. వారికి చిత్తూరు ఆర్డీఓ రేణుక, స్థానిక తహశీల్దార్ సుశీల, ఎంపీడీఓ ఎం.హరిప్రసాద్‌రెడ్డిలు ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, కితో కందిపప్పు, ఒక కిలో వంటనూనె, రెండు వేల రూపాయల నగదును పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లుదొరై ప్రశాంత్‌కుమార్, వీఆర్ఓ రాజేశ్వరి, మండల వైకాపా నాయకులు అరగొండ కిషోర్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

గోవిందపాళెంలో ఆర్డీఓ పర్యటన

కోట,డిసెంబర్ 13 ప్రభాతవార్త

కోట మండలం కొత్తపట్నం గ్రామ పంచాయతీ పరిధిలోని గోవిందపాళెంలో గ్రామంలో మంగళవారం గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ పర్యటించారు. మండౌస్ తుపాన్ కారణంగా కల్వర్ట్‌పై వరద ప్రవాహం పొంగి ప్రవహిస్తోంది. దీంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించాయి. అనేక సంవత్సరాల నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఈక్రమంలో గ్రామంలో ఆర్డీఓ కిరణ్‌కుమార్ పర్యటించి గ్రామస్థుల సమస్యలను తెలుసుకున్నారు. ఏన్నో సంవత్సరాల నుంచి ఇక్కడ హైలేవల్ వంతెనను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. తేలికపాటి వర్షాలకు సైతం ఈ కల్వర్టుపై నీటి ప్రహవం ఉధృతంగా ప్రవహిస్తోందని ప్రసాద్‌గౌడ్ ఆర్డీఓకి వివరించారు. ఆయన వెంట తహిశీల్దార్, పద్మావతి, ఎంపిడిఓ మారెళ్లు భవాని, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఉప్పల ప్రసాద్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

వాకాడు, డిసెంబర్ 13, ప్రభాతవార్త

వాకాడు మండలం కొండూరు పాలెంలో నివాసం ఉంటున్న కుమారస్వామి బ్రెయిన్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సందర్భంలో ప్రవాస భారతీయులు రామిరెడ్డి వెంకటరామిరెడ్డి, హైమావతమ్మ దంపతులు వారి కుమారుడు, కుమార్తె మధుకిరణ్ రెడ్డి, లావణ్యల సౌజన్యంతో శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కుమారస్వామి స్వగృహంలో ఒక నెలకు సరిపడా ఫలసరుకులు, 25 కేజీల బియ్యం, 2000 రూపాయిలు, వస్త్రములు బ్రహ్మణ సంఘం నాయకులు పంగనామాల యామనరావు, సంస్థ ప్రతినిధిదీవి తేజోవతి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘం నాయకులు పంగనామాల యామనరావు మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుమారస్వామి పరిస్థితులను తెలుసుకున్న ప్రవాస భారతీయులు ఒక బ్రాహ్మణ వ్యక్తికి ఒక నెలకు సరిపడా సహాయాన్ని అందించి తదుపరి మాసం తాను ఆర్థిక సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు దీవి అనంతబాబు, శ్రీ సీతారామధార్మిక సేవా సంస్థ సభ్యులు దంపూరు శివరాం స్వామి, తీగల కృష్ణమూర్తి, శ్రీరామసేన కార్యకర్తలు పోలిపాటి శివకుమార్, తుమ్మ వంశీ, తూపిలి గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ముట్టంబాక గ్రామంలో పారిశుద్ధ్య పనులు

వాకాడు, డిసెంబర్ 13, ప్రభాతవార్త

మాండూస్ తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు వరదలు సంభవించడంతో గ్రామంలోని పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. మంగళవారం వాకాడు మండల ముట్టంబాక గ్రామ సర్పంచ్ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిడిఓ గోపినాథ్, స్పెషల్ అధికారి పర్యవేక్షణలో దళితవాడ, గిరిజన కాలనీ, ముట్టంబాక గ్రామంలోని అన్ని విధులలో బ్లీచింగ్‌తో పాటు రసాయనాలతో పిచికారి చేశారు. రోడ్లలో జెసిబితో స్పీడ్ బ్రేకులును తొలగించి రోడ్డుపై నీరును విడుదల చేసారు. గ్రామంలోని ఎలాంటి అంటువ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా బ్లీచింగ్ రసాయనలతో పిచుకారి చేయడం వలన దోమలు అరికట్టవచ్చున్నని అన్నారు.

వరదప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే

చిల్లకూరు డిసెంబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని తిప్పగుంటపాళెం గ్రామానికి గత 5 రోజుల నుండి వరద కారణంగాఉప్పుటూరు వాగు పొంగి పొర్లడంతో ఆ గ్రామానికి రాకపోకలు స్తంభించాయి ఈవిషయం తెలుసుకున్న గూడూరు ఎమ్మెల్యేవెలగపల్లివరప్రసాద్,ఆర్‌డిఒకిరణ్‌కుమార్‌తోకలసిబోటుసహాయంతోఆగ్రామానికి చేరుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా ఆ గ్రామంలో మూడు ఇళ్ళు పూర్తిగా దెబ్బతిన్నాయని వాటికి పూర్తిగా ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారు. అదే విధంగా ప్రతి ఇంటికి 25 కేజిలు బియ్యం,కేజి కందిపప్పు,కేజి నూనె అందించడం జరుగుతుందని అన్నారు. చింతవరం ప్రాంతీయ వైద్యులు డాక్టర్ పావనీ గ్రామంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించి,రోగులకు మందులుపంపిణి చేయడం జరిగిందని అన్నారు. భారీ వర్షానికి వరినారు మళ్ళు పూర్తిగా దెబ్బతిన్నాయని 80 శాతం రాయితీతో వరివిత్తనాలు రైతుభరోసా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని అన్నారు.గ్రామంలో ప్రజలకి ఎలాంటి ఇబ్బందులు వచ్చినాఅధికారులు తక్షణ చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. గత 5 రోజుల నుండి వరద ప్రాంతాలలో పర్యటిస్తున్న ఎంపిడిఆర్ఎప్ బృందాలను ఎమ్మెల్యేఅభినందించారు.తహసిల్దారు జి స్వర్ణ,ఎంపిడిఓ డి .విష్ణు చిరంజీవి, జడ్‌పిటిసి మన్నెం శ్రీనయ్య,కన్వీనర్ పరంధామరెడ్డి, సర్పంచ్ ఎల్లంటి సుకన్య,సనత్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి లు రమణయ్య,క్రాంతి కుమార్,సచివాలయ సిబ్బంది ఉన్నారు.

కొత్తపాళెంలో ఎమ్మెల్యే పర్యటన

కోట,డిసెంబర్ 13 ప్రభాతవార్త

కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని విశ్వనాధపుర ఆగ్రహారంలో మంగళవారం గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వర ప్రసాద్‌రావు పర్యటించారు. మాండౌస్ తుపాన్ కారణంగా మండలంలోని నెల్లూరు పల్లి కొత్తపాళెం పంచాయతీలోని అత్యధికంగా రైతులు నారుమడులు, వరి నాట్లు బాగ దెబ్బతిన్నాయని వైకాపా యువనాయకులు నేదురుమల్లి హరిచంద్రారెడ్డి శాసన సభ్యులువరప్రసాద్ రావు దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మేల్యే వర ప్రసాద్ రావు మాట్లాడుతూ నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకొంటుందని చెప్పారు. ఇప్పటికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్లుతో మాటాడారని వారం రోజుల లోపాల పంట నమోదు కార్యక్రమం పూర్తి చేసే ప్రభుత్వానికి నివేదికలు పంపాలని కోరినట్లు చెప్పారు. ఆయన వెంట నేదురుమల్లి హరి చంద్రారెడ్డి, సొసైటీ చైర్మెన్ పెనుబోలు శ్యామ్ ప్రసాద్ రెడ్డి, శానంపూడి గోపాల్ రెడ్డి, నేదురుమల్లి హరి ప్రసాద్‌రెడ్డి,శ్రీనివాసులు రెడ్డి,శంకర్ రెడ్డి,తదితరులు ఉన్నారు. అనంతరం గోవిందపల్లె పాళెంలో శాసన సభ్యులు వరప్రసాద్‌రావు పర్యంటించారు. ఆయన రాక కొరకు మధ్యాహ్నం నాలుగు గంటల

నుంచి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మత్స్యకారులు వాపోయారు.ఎట్టకేలకు రాత్రి 7 గంటలకుఅక్కడకు చేరుకొన్నారు. గోవిందపల్లెపాళెంలోహైలేవల్‌వంతెననుఏర్పాటుచేయాలనివైకా పానాయకుడు ఉప్పల ప్రసాద్ గౌడ్ కోరారు. ఎమ్మెల్యే వెంట తహిశీల్దార్ పద్మావతి,ఎంపిడివోమారెళ్లభవాని,ఇతరశాఖల అధికారులు ఉన్నారు.

బీజేపీ బలోపేతంపై సమావేశం

నాయుడుపేటరూరల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త

మండల ప్రవాస యోజనలో భాగంగా మంగళవారం నాయుడుపేటలో బీజేపీ శక్తి కేంద్రాల ఇన్‌ఛార్జీల సమావేశం జరిగింది. శక్తి కేంద్రాల పనితీరు, పార్టీబలోపేతం అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు ఆరణి విజయభాస్కర్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు అమరావతి రామయ్య, జిల్లా యువమోర్చా జిల్లా అధ్యక్షులు పాపారెడినడ రాజశేఖర్‌రెడ్డి, నాయుడుపేట నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంపాల మాల్యాద్రి నాయుడు, చిగురాకుల సురేంద్రబాబు, ఎస్టీ మోర్చా మాజీ ఉపాధ్యక్షులు కంట్రాతి సుందరరావు, చేనేత జిల్లా కన్వీనర్ పుట్టు వీరయ్య, నాయుడుపేట యువమోర్చా అధ్యక్షులు కావేరిపాకం కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సాయి ప్రవీణ్, ఎస్టీ మోర్చా నాయుడుపేట అధ్యక్షులు గొర్రిపాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి

- డీపీవో రాజశేఖర్‌రెడ్డి

వెంకటగిరి, డిసెంబరు 13, ప్రభాతవార్త:

గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా పంచాయతీ అధికారి రాజశేఖర్‌రెడ్డి సిబ్బందిని ఆదేశించారు. వెంకటగిరి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. తుఫాను తగ్గినందు వలన గ్రామాల్లో మురుగునీరు వల్ల అంటువ్యాధులు ప్రబలుతాయని చెప్పారు. ముందు జాగ్రత్తగా గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. వాటర్ ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయించాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో కోటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భవతులకు పౌష్టికాహారం

వెంకటగిరి, డిసెంబరు 13, ప్రభాతవార్త:

బాలింతలు, గర్భవతులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం పంపిణీ చేస్తామని ఎంపీడీవో కోటేశ్వరరావు తెలిపారు. అంగన్‌వాడీ కేం

రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది - జిల్లా జాయింట్ కలెక్టర్

నగరి, డిసెంబరు 13 ప్రభాతవార్త:

తుఫాను ప్రభావంతో భారీగా వర్షాలు కురవడం వల్ల పలు మండలాల్లో పంటలు నష్టపోయాయని నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. నగరి నియోజకవర్గంలోని విజయపురం, నింద్ర, నగరి మండలాల్లో వర్ష ప్రభావంతో నష్టపోయిన పలు పంటలను పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ ఉద్ధి, పెసలు, వేరుశనగ పంటలను, పొలాల్లో ఉన్న నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు సెంటు భూమి కూడా వదలకుండా పరిహారం ఇవ్వడం జరుగుతుందని, అన్ని విధాలా ఆదుకునేందుకు వెంటనే అవసరమైన విత్తనాలను ఇవ్వడం



జరుగుతుందన్నారు. వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్‌లతో నిర్వహించి వెంటనే సిబ్బంది అప్రమత్తం కావడం జరిగిందన్నారు. రైతులు పంట నష్టం వివరాలు నమోదుకు వస్తున్న అధికారులకు సమాచారం ఇవ్వాలని, అదే విధంగా నష్టపోయిన పంటలకు ప్రత్యామ్నాయంగా ఏ పంటలు కావాలని అంటారో వాటి విత్తనాలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు జాయింట్ కలెక్టర్ వద్దకు వచ్చి పంటలకు పెట్టిన ఖర్చులు గురించి తెలిపారు. పంట పొలాల్లో వేసిన పంటలను కుళ్లిపోయిన విధానంను పరిశీలించారు. అలాగే నగరి మండలంలోని తెరణి గ్రామంలో వేరుశనగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను ప్రత్యామ్నాయ పంటలను వేయడానికి ఏర్పాట్లు చేసుకోవాలని ఏ విత్తనాలు కావాలో వ్యవసాయ శాఖ సిబ్బందికి తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ, సివిల్ సప్లయ్ ఎండీ చంద్రబాబు, ఆర్డీవో సృజన, నగరి తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

కుమారస్వామికి వెండితొడుగుల బహూకరణ

శ్రీకాళహస్తి,డిసెంబర్ 13 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామికి ఓ భక్తుడు రూ.3.1లక్షల విలువ చేసే వెండి తోడుగులను మంగళవారంబహూకరించారు. ఇటీవల శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవతో విరాళాలు అందుతున్నాయి.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తికి చెందిన కామి సిద్దమ్మ అనే భక్తురాలు తాము మొక్కుకున్న మేరకు మూడు కిలోల 625 గ్రాముల వవెండితో తయారు చేసిన తొడుగులను మంగళవారం బహూకరించారు.స్వామి అమ్మవార్ల నిత్యభక్తురాలైన సిద్దమ్మ మంగళవారం కుమారస్వామికి ప్రత్యేకత కాబట్టి ఆలయ ఇఓ వికె సాగర్‌బాబును కలసి తాము విరాళం అందిస్తున్నట్లు వివరించారు. చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సమక్షంలోవిరాళాన్ని అందించారు. ఆమెకు దేవస్థానం తరఫున ప్రత్యేక దర్శనం, ప్రసాదాలు అందించారు.ఈకార్యక్రమాల్లో ఆలయ సూపరింటెండెంట్ లోకేష్‌రెడ్డి, చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండండి

.తొట్టంబేడు, డిసెంబర్ 13 ప్రభాతవార్త

సీజనల్‌వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్‌వైజర్ భారతమ్మ ప్రజలకు తెలిపారు. మంగళవారం సాయిబాబా గుడివీధిలో ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించారు. అనంతరం అనుమానితులకు రక్తపరీక్షలు నిర్వహించారు. వీధుల్లో పారిశుద్య కార్మికులచే బ్లీచింగ్ చల్లించారు. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ప్రజలు ముందస్తు జాగ్రత్త నివారణ చర్యలుతీసుకోవాలని పారిశుద్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఇంటిముందు ఎక్కడా నీటినిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో తొట్టంబేడు-2 సచివాయ ఆరోగ్య కార్యకర్త సుధ, ఆశా కార్యకర్త మంజుల, సచివాలయ సిబ్బంది హరీష్ తదితరులు పాల్గొన్నారు.

జెఎసీ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

శ్రీకాళహస్తి, డిసెంబర్ 13 ప్రభాతవార్త

విజయవాడలోని కందుకూరి కళ్యాణమండపంలో ఈనెల 18వ తేదీన నిర్వహించనున్న దళిత గిరిజన జెఏసి రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు నత్తం హరిబాబు పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం దళిత గిరిజన జెఏసీ రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాలను వివిధ పార్టీల నాయకులతో కలసి ఆవిష్కరించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ దళిత గిరిజనుల సమస్యలను పరిష్కరించుకోవడానికి శుభపరిణామం అన్నారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా బడుగు బలహీన వర్గాల్లో అభివృద్ధి మాత్రం కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటున్నా మనదేశంలో రాజ్యాంగబద్ధ పాలన, అణగారిన కులాల హక్కుల పరిరక్షణకు ఉద్యమించడం అత్యంత బాధాకరం అన్నారు. తిరుపతి జిల్లాలోని దళిత, గిరిజనులు పార్టీలకు అతీతంగా పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు. అనంతరం గోడపత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జైబీం నాయకుడు పులిశ్రీకాంత్, సిపిఐ ఏరియా కార్యదర్శి జనమాలగురవయ్య, సిపిఎం నాయకులు అంగేరిపుల్లయ్య, ఏపి యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చందమామల కోటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగూరయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపి, సిపిఎం నాయకులు గురవయ్య, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తుఫాను బాధితులను ఆదుకోండి..సిపిఎం

శ్రీకాళహస్తి, డిసెంబర్ 13 ప్రభాతవార్త

మాండోస్ తుఫాను బాధితులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా మంగళవారం నియోజకవర్గంలో పంటలు నష్టపోయిన బాధిత రైతులను మంగళవారం సిపిఎం నాయకులు పరామర్శించారు. పొలాల్లోకి వెళ్ళి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. అనంతరం నియోజకవర్గ సిపిఎం ఇన్‌ఛార్జి అంగేరి.పుల్లయ్య మాట్లాడుతూ మాండోస్ తుఫాను కారణంగా నియోజకవర్గంలో వందలాదిమంది ఇళ్లను కోల్పోయి నిరాశ్రయిలయ్యారన్నారు. వేలాది ఎకరాల్లో వరి, వేరుశనగ, మినుము, అరటి పంటలు దెబ్బతిన్నాయని వాపోయారు. పదుల సంఖ్యలో మూగజీవాలు కూడా మృత్యువాత పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాను బాధితులకు తక్షణ సాయం అందించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తొట్టంబేడు మండలంలోని తాటిపర్తి పంచాయతీ కళ్ళిపూడి వ్యవసాయక్షేత్రంలో పదిమందిరైతుల 20 ఎకరాల్లో వేసిన వేరుశనగ విత్తనాలు మొలకెత్తే సమయంలో వరుణుడు వారి ఆశలపై నీళ్ళు కుమ్మరించాడని వాపోయారు. ఇప్పటికైనా గూడు కోల్పోయిన వారికి తక్షణ సాయం కింద రూ.25వేలు నగదు, 50కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందించాలని కోరారు. పంట నష్టపోయిన రైతులకు పెట్టుబడి సాయంతో పాటు విత్తనాలు, ఎరువులు ఉచితంగా అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పెనగడంగురవయ్య, వెలివేంద్రం, పలువురు రైతులు పాల్గొన్నారు.

జగనన్న లే అవుట్‌ను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

తొట్టంబేడు, డిసెంబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని శివనాథపాళెం పంచాయతీ పరిధిలోని జగనన్న లేఅవుట్‌ను మంగళవారం తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ డికె.బాలాజీ పరిశీలించారు. కాలనీల్లో ఇంటినిర్మాణాలు వేగవంతం చేయాలని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు ఆదేశిస్తుండడంతో సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అయితే శివనాథపాళెం పంచాయతీ పరిధిలోని 18 ఎకరాల్లో సుమారు 8 గ్రామాలకు చెందిన నిరుపేదలు 700మందికి ఇంటి పట్టాలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టారు. అయితే ఇక్కడి ప్రాంతంలో బండరాళ్ళు ఉండడంతో ఇంటినిర్మాణాలు చేపట్టేందుకు ఈ ప్రాంతాన్ని చదును చేసేందుకు సుమారు రూ.35లక్షలు ఖర్చు అవుతుందని తహశీల్దార్ సుబ్రమణ్యం జెసికి వివరించారు. అనంతరం ఈ ప్రాంతంలో పెద్దపెద్ద బండరాళ్ళు ఉన్నాయని గుర్తించిన ఆయన ఈవిషయాన్ని జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇంకా ఎక్కడెక్కడ ఇంటి నిర్మాణాలు చేపట్టలేదు..ఎందుకు నిర్మాణాలు జరగలేదో సంబంధిత అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సమీపంలోని బీడికాలనీలో ఇంటి నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని జెసికి తహశీల్దార్ వివరించారు. అనంతరం జెసి మాట్లాడుతూ ఈనెల 21న సామూహిక గృహనిర్మాణాలు చేపట్టాలని సిఎం ఆదేశించారని వీటిపై దృష్టిసారించామని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ సుబ్రమణ్యం, డిప్యుటీ తహశీల్దార్ సుధీర్‌రెడ్డి, సర్వేయర్ మోహనకృష్ణ, విఆర్ఓ గోపిరెడ్డి, సచివాలయ సర్వేయర్ రాఘవ, సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించాలి

సత్యవేడు, డిసెంబర్ 13, ప్రభాతవార్త:

మండల ప్రజలు ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఎస్ఐ పురుషోత్తం రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ కార్యాలయంలో మహిళా పోలీసులతో ఆయన సమీక్ష జరిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ కేటుగాళ్ళు రోజు రోజుకి కొత్త తరహా పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్న ఘటనలు వెలుగు చూస్తున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తంగా ఉంచాల్సిన భాధ్యతను గుర్తు చేశారు. యాండ్రాయిడ్ ఫోన్‌లు వినియోగించేపుడు, ఆపరిచిత వ్యక్తులతో మాట్లాడేపుడు వ్యక్తిగత వివరాలను తెలుపరాదని ఆయన సూచించారు.

కారుణ్య నియామకాలు చేపట్టాలి.

వంద రోజుల్లో రీ సర్వే నిబంధన తొలగించాలి , విఆర్ఓల సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు

చంద్రగిరి, డిసెంబర్ 13 ప్రభాతవార్త:

రెవెన్యూ విభాగంలో వెంటనే కారుణ్య నియామకాలు చేపట్టి మృతుల కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని విఆర్ఓల సంఘం ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి నాగరాజు కోరారు. విఆర్ఓల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ శిరీషాకు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనివత్తిడితో అకాల మరణం పొందిన గ్రామ రెవెన్యూ అధికారుల కుటుంబ సభ్యులకు వెంటనే రూ.25 లక్షలు ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. వంద రోజుల్లోనే రీ సర్వే పూర్తి చేయాలనే నిబంధనను తొలగించాలని కోరారు. బయోమెట్రిక్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విధులు ముంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాలలో విఆర్ఓలకు అవసరమైన కంప్యూటర్, స్టేషనరీని ప్రభుత్వం సమకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓల సంఘం మండల అధ్యక్షుడు వెంకన్న నాయుడు, విఆర్ఓలు మునస్వామి, అశోక్‌కుమార్, వాసు, విజయ్‌కుమార్, హరి, పురుషోత్తం, యజ్ఞశ్రీ, భాస్కర్, శ్రీనివాసులు, విష్ణువర్ధన్‌బాబు, నిశాంత్‌కుమార్, దినేస్‌కుమార్, కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

భూ వివాదాలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం, ఆర్డీఓ కనకనరసారెడ్డి

చంద్రగిరి, డిసెంబర్ 13 ప్రభాతవార్త:

భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం అమలు చేస్తున్నట్లు ఆర్డీఓ కనకనరసారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని నరశింగాపురంలో మంగళవారం జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం ద్వారా రైతులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ రికార్డుల లేమితో తలెత్తుతున్న భూ వివాదాలకు చెక్ పెడుతూ రీసర్వే ద్వారా పూర్తి స్థాయిలో డ్రోన్ కెమెరాలు ఉపయోగించి సర్వే చేయించి ల్యాండ్ పార్సల్ మ్యాప్‌లో అప్‌లోడ్ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా పట్టాదారు పాసు పుస్తకానికి జియోట్యాగ్ ద్వారా క్యూఆర్ కోడ్ చేయడం జరిగిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ముఖ్యమంత్రి ఆధునిక సాంకేతికతతో రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మావిళిరెడ్డిగారి హేమేంద్రకుమార్ రెడ్డి, ఎంపిడిఓ రమేష్‌బాబు, తహశీల్దార్ శిరీషా, సర్పంచ్ చెంచురత్నం శెట్టి, రామిరెడ్డిపల్లి సర్పంచ్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు మించల ప్రవీణ్‌కుమార్, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల దాహార్తికి పూర్వవిద్యార్థి రూ.లక్ష వితరణ

పాఠశాల అభివృద్ధికి మరో విద్యార్థిని రూ.56వేలు

చంద్రగిరి, డిసెంబర్ 13 ప్రభాతవార్త:

స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల దాహార్తి తీర్చేందుకు అవసరమైన బోరుబావికి 1969 పదవ తరగతి పాఠశాల పూర్వ విద్యార్థి డాక్టర్ సి.ఆర్.త్యాగరాజ్ లక్ష రూపాయలు విరాళమిచ్చారు. పాఠశాలలో మంగళవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ నేపథ్యంలో పాఠశాల 1956 ఎస్ఎస్ఎలసి పూర్వ విద్యార్థిని సి.ఆర్.సరస్వతి రూ.56 వేలు విరాళమిచ్చారు. ఏవిధంగా 1979-80 ఎస్ఎస్‌సి బ్యాచ్ విద్యార్థులు క్రాడాకారులలో నైపుణ్యం పెంపొందించేందుకై క్రీడా సామగ్రిని అందజేశారు. 1984--85 టెన్త్ విద్యార్థులు వివేకానందుడు, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాలను పాఠశాల ఆవరనళో ఏర్పాటు చేశారు. 1985-86 టెన్త్ బ్యాచ్ విద్యార్థులులక్షరూపాయలతో పాఠశాలకు గేటు, పాడైన సురక్షిత మంచినీటి మిషన్‌ను బాగుచేయించారు. సోలార్ విద్యుత్ ఏర్పాటుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ నేపథ్యంలో పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం కోదండనాయుడు, ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు వ్యక్తిగత దాతలకు ఘనసన్మానం చేశారు. పూర్వవిద్యార్థులకు సర్టిపికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, శ్రీదర్, మురళి, భరణీనాథ్ రెడ్డి, సి.ఎం.కేశవులు, (డాక్యుమెంట్ రైటర్),తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అన్నదానం

శ్రీకాళహస్తి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



ఎపి బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వడ్లతాంగల్ బాలాజిప్రసాద్‌రెడ్డి తండ్రి దివంగత వడ్లతాంగల్ చెంగల్రాయరెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్ వద్ద ఉన్న మహానేత డాక్టర్ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం తన తండ్రి వడ్లతాంగల్ చెంగల్‌రాయరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కిట్టుమేస్త్రీ, శ్రీను, పురుషోత్తం, సుబ్రమణ్యం, దొరబాబు, గెరటారెడ్డి, శ్రావణ్, మునిరామిరెడ్డి, రామమూర్తి, దేవేంద్ర, గోవర్ధన్, మాధవరెడ్డి, వెంకటేష్ మరియు బిసి నాయకులు పాల్గొన్నారు.

యూరియా ఎక్కువైతే పంటలకు తెగుళ్ళు

శ్రీకాళహస్తిరూరల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త

పంటలకు యూరియా అధికంగా వాడితే తెగుళ్ళు వస్తాయని తిరుపతి జిల్లా వ్యవసాయశాఖ జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ భాస్కరయ్య తెలిపారు. శ్రీకాళహస్తి మండలంలోని మేలచ్చూరు గ్రామంలో ఆయన ఆత్మ పథకం కింద రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిపైరు నాటే ముందు దుక్కిలో కాంప్లెక్స్ ఎరువులు వాడాలన్నారు. పంటపిలక దశలో ఎకరాకు 35 నుంచి 40కిలోలు యూరియా వేసుకోవాలని రైతులకు తెలిపారు. పైరు పైన కాంప్లెక్స్ ఎరువులు వినియోగించడం వలన లాభం ఏమీ ఉండదని పేర్కొన్నారు. అధిక వర్షాల వలన పైరు మునిగిపోయి ఉంటే పొలంలో నీరు తీసేసి పైరుకు 'సాఫ్' అనే మందును లీటరు నీటికి రెండు గ్రాములు కలిపి పిచికారి చేస్తే పైరు ఆరోగ్యంగా ఉంటుందన్నారు. అనంతరం గ్రామంలో సాగుచేసిన సంపంగి మరియు మామిడి తోటలకు చేపట్టవలసిన చర్యలను వివరించారు. ఏఓ వేణుగోపాలరావు మాట్లాడుతూ నారు దశ నుంచి చేపట్టవలసిన సాగు పద్ధతులు ఎరువుల యాజమాన్యం మరియు చీడల నివారణ గురించి వివరించారు. కార్యక్రమంలో రైతులతో పాటు గ్రామ వ్యవసాయ సహాయకులు రామకృష్ణసాకే, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శ్రీలత, సుబ్బరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో శరవేగంగా పారిశుద్ధ్య పనులు

తొట్టంబేడు, డిసెంబర్ 13 ప్రభాతవార్త

ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామాల్లో పారిశుధ్యం అధ్వాన్నంగా తయారైంది. ఉన్నతాధికారుల ఆదేశాలతో మండలంలోని సాంబయ్యపాళెం గ్రామంలో సర్పంచ్ డి.సుజాతమ్మ మరియు వైకాపా నాయకులు జగదీశ్వర్‌రెడ్డిలు గ్రామంలో పారిశుద్య సిబ్బందిచే ముందుజాగ్రత్తగా పారిశుద్య పనులు చేపట్టారు. ఈసందర్భంగా గ్రామంలోని డ్రైనేజీ కాలువలన్నీ పరిశుభ్రంచేయించిబ్లీచింగ్‌పౌడర్ చల్లించారు. అనంతరం వైకాపా నాయకులు జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ముందుజాగ్రత్త చర్యలు చేపడుతున్నామన్నారు. గ్రామస్తులు కూడా ప్రతి ఒక్కరుఅప్రమత్తంగాఉండాలనితెలిపారు.పలువురు వైద్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా బీజేపీ ప్రవాస్ యోజన - డా. చంద్రప్ప

కేవీబీ పురం, డిసెంబరు 13 ప్రభాతవార్త:

తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గంలోని సత్యవేడు అసెంబ్లీ పరిధిలో ఉన్న కేవీబీ పురం మండలం బైరాజుకండ్రిగ, తిమ్మ సముద్రం, కోవనూరు ఎస్టీ కాలనీలో నిర్వహించిన ప్రవాస్ యోజన కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు డా. చంద్రప్ప, మండల అధ్యక్షుడు మునిశేఖర్‌తో కలసి పాల్గొన్నారు. సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడానికి స్థానికంగా ఉన్న పరిస్థితులను గురించి అవకాశాల గురించి చర్చించారు. ప్రతి నెల ఎన్నో స్ఫూర్తివంతమైన విషయాలతో దేశ ప్రజలందరికి మార్గదర్శనం చేస్తున్న మన్‌కీబాత్‌ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన ఆవశ్యకతను గురించి చర్చించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు వెంకటముని, ప్రధాన కార్యదర్శులు సుబ్రహ్మణ్యం, మునిరాజ, కిసాన్ మోర్చా అధ్యక్షుడు హరిబాబుఒబీసీమండలఅధ్యక్షుడుబాలకృష్ణ,యువమోర్చానాయకుడుయువరాజ్, కార్యకర్తలుపాల్గొన్నారు.

శ్రీనిలయ నుండి దంపూరి లే అవుట్‌కు దారి ఇప్పించండి

-'స్పందన' కార్యక్రమంలో వినతి

తిరుపతిరూరల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త:

శ్రీనిలయ వెంచర్ నుండి దంపూరి సాయి లేఅవుట్ వెళ్ళే 50 అడుగుల లింక్‌రోడ్డుకు అడ్డుగా నిర్మించిన గోడను తొలగించి, ఆదారిని పునరుద్దరించాలని దంపూరి సాయి లే అవుట్ ఇండ్ల ప్లాట్స్ యజమానులు కోరారు. శ్రీనిలయ వెంఛర్‌లో 50 అడుగుల లింక్ రోడ్డుకు అడ్డుగా నిర్మించిన గోడను తొలగించాలని కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు డిపిఓకు ప్లాట్స్ యజమానులు వినతిపత్రాన్ని అందజేసారు. చిగురువాడ ఉత్తరపు కండ్రిగలో శ్రీనిలయ లే అవుట్‌కు పక్కనే వెలసిన దంపూరి సాయి లే అవుట్‌కు వెళ్ళడానికి శ్రీనిలయ లే అవుట్ నుండి 50 అడుగుల లింక్ కలదని తెలిపారు. శ్రీనిలయ లే అవుట్‌లో ఉండే కొంతమంది ప్లాట్స్ యజమానులు స్వార్థపూరితంగా దంపూరి లే అవుట్‌కు వెళ్ళే లింక్ రోడ్డుకు అడ్డుగా ప్రహారి గోడను నిర్మించారని ఆవేదన వ్యక్తం చేసారు. దంపూరి సాయిలో ఇండ్ల ప్లాట్స్ కొనుగోలు చేసిన మేము అందరం ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. దీనిపై జిల్లా పంచాయతీ స్పందిస్తూ రాకపోకలకు అడ్డు లేకుండా దారిని ఏర్పాటు చేయాలని చిగురువాడ పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసారు. ఈ స్పందన కార్యక్రమంలో దంపూరి సాయి లే అవుట్ ఇండ్ల ప్లాట్స్ యజమానులు సంధ్య, సుధాకర్‌రెడ్డి, రాజగోపాల్, రాజేశ్వరి,మమత, గణేష్, దిలీప్, రవి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఇదేమీ ఖర్మ ఈ రాష్ట్రానికి

రేణిగుంట, డిసెంబరు 13 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సూచనల మేరకు ఇదేమీ ఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమాన్ని మంగళవారం టీడీపీ శ్రేణులు రేణిగుంట పట్టణంలో పత్నికులం తదితర ప్రాంతాల్లో నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి చంద్రబాబునాయుడు హయాంలో కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణం ఇచ్చేవారని, ఇప్పుడున్న ప్రభుత్వ రుణాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఇంటింటికి తిరిగి రేణిగుంట మండల టీడీపీ అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, మాజీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, రేణిగుంట పట్టణ టీడీపీ అధ్యక్షుడు మహబూబ్ బాషా, పార్టీ సీనియర్ నేతలు పుష్పనాథం, నెల్లూరు సుబ్రహ్మణ్యం, మురళి తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలను సందర్శించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

రేణిగుంట, డిసెంబరు 13 ప్రభాతవార్త:

మాండూస్ తుఫాను వల్ల ఐదు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలను కరకంబాడి రాస్‌కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, వివిధ మండలాల వ్యవసాయ అధికారులు వడమాలపేట, రేణిగుంట, శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలాల్లోని వివిధ గ్రామాల్లో మంగళవారం రాస్ సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ శ్రీనివాసులు సూచనల మేరకు సందర్శించారు. వరి, వేరుశనగ, మిరప, అరటి, మామిడి, జామ, సంపంగి, మినుము పంట పొలాలను పరిశీలించి ముందుగా పొలాల్లో మురుగునీరు లేకుండా బయటకు పంపాలన్నారు. వేరుశనగలో కలుపు నివారణ కోసం ఇమాజతో ఫైర్ 2 మి.లీ ఒక లీటరు నీటిని కలిపి పిచికారి చేసుకోవాలని, వరి, వేరుశనగ, వేరు, కాండం కుల్లు సోకే అవకాశం ఉన్నందున వాటి నివారణ చర్యలు సూచించారు. మొక్కలు త్వరగా కోలుకోవడానికి 10 గ్రాములు యూరియా, 5 గ్రాముల మల్టీకే లీటరు నీటిలో కలిపిన ద్రావణాన్ని మొక్కలపై పిచికారి చేయాలని సూచించారు. సందర్శించిన వారిలో ఏర్పేడు మండల వ్యవసాయాధికారి విజయకుమార్, వడమాలపేట, మండల వ్యవసాయాధికారి కేవీకే శాస్త్రవేత్తలుసుధాకర్,దివ్య,రాముకుమార్, అనూష, ఆయా మండలాల గ్రామ వ్యవసాయ సహాయ కులు, రైతులు పాల్గొన్నారు.

అర్హులకు పక్కా ఇళ్లు మంజూరు - జెసి

విజయపురం, డిసెంబరు 13 ప్రభాతవార్త :

సిఐటియు తిరుపతి జిల్లా కార్యదర్శిగా ఆర్.వెంకటేష్

పుత్తూరు, డిసెంబరు 13 ప్రభాతవార్త : సిఐటియు తిరుపతి జిల్లా కార్యదర్శిగా పుత్తూరుకు చెందిన ఆర్.వెంకటేష్ ఎన్నికయ్యారు. ఈ నెల 11, 12 తేదీల్లో తిరుపతి జిల్లా సిఐటియు మొదటి మహాసభలు తిరుపతి పట్టణంలో జరిగాయి. ఈ సందర్భంగా యూనియన్ ఆయనను కార్యదర్శి పదవికి ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. గతంలో వెంకటేష్ సిఐటియు నగరి నియోజకవర్గ కార్యదర్శిగా పనిచేశారు. ప్రస్తుతం సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా కొనసాగుతున్నారు. ఈయన ఎన్నిక పట్ల పుత్తూరు ఆటో యూనియన్ నాయకులు విజయ్, శివ, యాసిన్ బాషా, అంగన్వాడి నాయకులు శ్యామల, మునికుమారి, రాధ, లలితమ్మ, ధనమ్మ, ఎల్ఐసి యూనియన్ నాయకులు లక్ష్మణకుమార్, దస్తగిరి, బిల్డింగ్ యూనియన్ నాయకులు మోసెస్, నర్సింహులు, గోవిందరెడ్డి పలు ప్రజా సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

జిల్లాలో తుఫాన్ చేకూర్చిన నష్టం రూ.226 కోట్లు

- పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది - తిరుపతి జిల్లా కలెక్టర్

తిరుపతిరూరల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త: మాండూస్ తుఫాన్ ప్రభావం వల్ల తిరుపతి జిల్లాలో రూ.226 కోట్ల రుపాయల నష్టం వాటిల్లిందని ప్రాథమిక అంఛనాలో నిర్ధారణ జరిగిందని కలెక్టర్ వెంకట రమణారెడ్డి తెలిపారు. ప్రజలకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటూ, ప్రభుత్వ నిబంధనల మేరకు తక్షణ సాయం అందించుటకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పారిశుధ్యం, పునరావాస తదితర చర్యలు క్షేత్రస్థాయిలో కొనసాగుతున్నాయని, పంట, పశు నష్టం, దెబ్బతిన్న ఇళ్ల బాధితులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. ప్రాథమిక అంఛనా మేరకు 22 మండలాల్లో 46 గ్రామాల్లో, 7పట్టణాలపై తుఫాన్ ప్రభావం పడిందన్నారు. వ్యవసాయానికి సంబంధించి 8215 హెక్టార్లలో పంట నష్టం జరిగిందని, ఉద్యానపంటలు 545.5 హెక్టార్లలో నష్టం జరిగిందన్నారు. 105 గృహాలు దెబ్బతిన్నాయని, 3500 గృహాలు నీట మునిగాయని తెలిపారు. తుఫాన్ కారణంగా 7 పశువులు, 9దూడలు, 7మేకలు, గొర్రెలు మృతి లోపు అందనున్నాయని తెలిపారు. చెందినట్లు తెలిపారు. జిల్లాలో 12 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి 1416 తాత్కాలిక పునరావాసం కల్పించినట్లు తెలిపారు. ఎన్.డి.ఆర్.ఎఫ్, ఎస్.డి. ఆర్.ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. 81 మెడికల్ క్యాంపులు ఏర్పాటు వైద్య సహాయ సహకారాలు అందించామన్నారు. ఆర్ అండ్ బి పరిధిలో 142.19 కిలోమీటర్ల రోడ్లు దెబ్బతిన్నాయని, పంచాయతీ రాజ్‌కు సంబంధించి 147.6 కిలోమీటర్ల రోడ్డు దెబ్బతిన్నట్లు తెలిపారు. మునిసిఫల్ అడ్మినిస్ట్రేషన్ పరిధిలో రూ.461.12 లక్షలు నష్టం జరిగిందన్నారు. మైనర్ ఇరిగేషన్ 124 పనులు రూ.21.30 కోట్లు, గ్రామీణ నీటి పారుదలకు సంబంధించి 57 పనులు రూ.69.2 లక్షలు, మత్స్యశాఖకు సంబంధించి రూ.60.7లక్షలు నష్టం వాటిల్లిందన్నారు. విద్యుత్ శాఖకు సంబంధించి రూ.19.78 కోట్లుగా ప్రాథమిక అంఛనాలు అందాయని, పూర్తిస్థాయి అంఛనా నివేదికలు సంబంధిత శాఖల నుండి వారం

కొత్త సంవత్సరానికి సరికొత్త గంగినేని చెరువు పార్కు ఏర్పాటు

- శరవేగంగా ఓపెన్ జిమ్ పనులు - ఏర్పాట్లను పరిశీలించిన మేయర్ అముద, కమీషనర్ డాక్టర్ జె.అరుణలు

చిత్తూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త: చిత్తూరు నగర పరిధిలోని ప్రస్తుతం వున్న గంగినేని చెరువు పార్కును జనవరి 1 నాటికి సరికొత్తగా, మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడానికి శరవేగంతో పనులు చేపట్టారు. గంగినేని చెరువులో సరికొత్త పార్కు ఏర్పాటుకు చేపడుతున్న పనులను మేయర్ అముద, మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణలు డిప్యుటీ మేయర్లు ఆర్.చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ అముద, కమీషనర్ డాక్టర్ జె.అరుణలు మాట్లాడుతూ గంగినేని చెరువు పార్కును మరింత ఆహ్లాదకంగా తీర్చిదిద్దడానికి పనులను వేగంగా చేపట్టామన్నారు. ఇటీవలక కురిసిన వర్షాలతో పనుల నిర్వహణ కొంత ఆలస్యం అయ్యాయని, త్వరగా పనులు పూర్తి చేసి జనవరి 1 నాటికి నూతన పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టినట్లు వివరించారు. అలాగే గంగినేని చెరువులో గతంలో వున్న ఆట వస్తువులతో పాటు కొత్తగా నగర ప్రజలకు ఓపెన్ జిమ్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. ఓపెన్ జిమ్ ద్వారా నగర ప్రజలకు ఆరోగ్యకర జీవన విధానం అలవర్చడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇ ధనలక్ష్మీ, డిఇలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నీవా నది వరద పరస్థితి పరిశీలన:
మేయర్ అముద, కమీషనర్ డాక్టర్ జె.అరుణలు మంగళవారం నీవానది వరద పరిస్థితిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యుటీ మేయర్లు ఆర్.చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌రెడ్డిలు, ఎంఇ ధనలక్ష్మీ, నగర పాలక ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులు పాల్గొన్నారు.

పోలీసులకు వెన్నుదన్నుగా హోంగార్డులు

- కర్నూలు రేంజ్ హోంగార్డు కమాండెంట్ మహేష్‌కుమార్

చిత్తూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త: ట్రాఫిక్ క్రమద్దీకరణ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల అడ్డుకట్ట తదితరాల్లో హోంగార్డులు పోలీసులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని కర్నూలు రేంజ్ హోంగార్డు కమాండెంట్ మహేష్‌కుమార్ అన్నారు. హోమ్‌గార్డుల యూనిట్ల పరిశీలన నిమిత్తం మంగళవారం చిత్తూరు వచ్చిన కర్నూలు రేంజ్ హోంగార్డు కమాండెంట్ మహేష్‌కుమార్ చిత్తూరు పోలీస్ గెస్ట్‌హౌస్‌లో హోమ్‌గార్డుల నుండి గౌరవ వందనం స్వీకరించి కవాతును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు, పండుగలు, విఐపిలు, వివిఐపిల పర్యటనల్లో పోలీసులకు హోమ్‌గార్డుల సేవలు ఎంతో ఉపయోగకరంగా వుంటాయన్నారు. హోమ్ గార్డులు తమ విధులను చిత్తశుద్ధితో నిర్వర్తించి పోలీసు శాఖకు మరింత మంచి పేరు తీసుకురావాలన్నారు. చిత్తూరు జిల్లాలో శాంతిభద్రతల కోసం 661 మంది హోమ్‌గార్డులు, వివిధ విభాగాల్లో మరో 227 మంది డిప్యుటేషన్ మీద హోంగార్డులు విధులు నిర్వర్తిస్తు న్నారన్నారు. హోంగార్డుల ప్రయోజనార్థం ఆక్సిస్ బ్యాంకు పలు పథకాలను అమలు చేస్తోందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే వైఎస్ఆర్ బీమా పథకం, ప్రభుత్వం హోమ్‌గార్డుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో హోమ్‌గార్డ్సు ఆర్ఐ మురళీధర్, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

పెట్రోల్‌లో నీళ్లు కల్తీ: వాహనదారుల ఫిర్యాదు

కోట, డిసెంబర్ 13 ప్రభాతవార్త : కోటలోని కొత్తచెరువు సమీపంలో ఉన్న ఓ పెట్రోల్ బంకులో మంగళవారం పలు వాహనాలకు నీటితో కలిసిన పెట్రోల్ రావడంతో వాహన చోదకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ మేరకు పలు వాహనాలు మరమ్మతులకు గురయ్యాయి. ఈ విషయమై పలువురు తహశీల్దార్ పద్మావతికి ఫిర్యాదు చేశారు. ఇదే విషయంపై తహశీల్దార్ పద్మావతిని 'ప్రభాతవార్త' వివరణ కోరగా టెక్నికల్ విషయం కావడంతో వారిని పిలిపించి సమగ్ర విచారణ జరిపిస్తామన్నారు.

జయరామారావువీధి గంగమ్మకు పట్టువస్త్రాలు

శ్రీకాళహస్తి, డిసెంబర్ 13 ప్రభాతవార్త : రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా శ్రీకాళహస్తిలో ఏడు గంగమ్మల జాతర నిర్వహించడం ఆనవాయితీ. మంచు కాలంలో నిర్వహించే ఈజాతరకు ఎంతో ప్రాధా న్యత ఉంటుంది. పట్టణంలోని ఏడు స్థావరాల్లో ఏడుగంగమ్మలను ఏర్పాటు చేసి జాతయ నిర్వహించడం ఆనవాయితీ. ఈనేపథ్యంలో జయరామరావు వీధిలో కొలువుదీరే కావమ్మ గంగమ్మ అమ్మవారికి నంద మెడికల్స్ అధినేత నరసింహరాజు అమ్మవారికి మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ పట్టు వస్త్రాలను శాస్త్రోక్తంగా తీసుకెళ్ళి నంద మెడికల్స్ అధినేత జాతర నిర్వాహక కమిటీకి చెందిన శంకర్‌కు అందించారు. కార్యక్రమంలో జిఎం ఆర్‌కు చెందిన సుబ్రమణ్యం, అయ్యప్పజనరల్ స్టోర్స్‌కు చెందిన యువ, మాజీ ట్రస్టుబోర్డు సభ్యుడు పిఎం చంద్ర, వైకాపా నాయకుడు కంచిగురవయ్య, మాతయ్య, సుకుమార్, భాస్కర్, శ్రీనివాసులు, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్యుడు కనిపించాడు : తుపాను తెచ్చిన ప్రకృతి సోయగం

తడ, డిసెంబర్ 13 ప్రభాతవార్త : మాండోస్ తుపాను సృష్టించిన విలయం అంతా ఇంతా కాదు. ముఖ్యంగా రైతుల పాలిట శాపంగా మారింది. అయితే ఈ తుపాను అనంతరం ప్రకృతి సోయగం కూడా కనువిందు చేస్తోంది. మంగళవారం ఉదయం చాలారోజుల తర్వాత తడ ప్రాంతంలో సూర్యుని దర్శనం అయ్యింది. మబ్బుల మాటున ఇన్నాళ్లు మొహం చాటేసిన సూర్యుడు ఉదయ కిరణాలతో పంట పొలాలపైన కనిపించాడు. అయితే ఆ పొలాలు పంటతో కాకుండా నీటితో నిండి ఉండటమే ఇక్కడ కొసమెరుపు. ఎక్కడ చూసినా జలాశయాల మాదిరి పంట చేలు ఉన్నాయి. రైతులు పంట మునిగినందుకు బాధపడాలో.. అక్కడ నిలబడి చూసే ప్రకృతి సోయగానికి పరవశించాలో అర్థంకాని స్థితిలో ఉన్నారు. ఇది తడ మండలం పులివేంద్ర, కొండూరు, గ్రద్దగుంట గ్రామాల వద్ద మంగళవారం ఉదయం కనిపించిన దృశ్యం

పోలీస్ అభ్యర్థుల ఎంపిక అవగాహన వర్క్‌షాప్ వాయిదా

చిత్తూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త: పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐల నియామకాల కోసం సిద్ధమైన అభ్యర్థులకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించతలపెట్టిన అవగాహన వర్క్‌షాపు మరోసారి వాయిదా పడింది. ఈ నెల 17వ తేదీన చిత్తూరు-కాణిపాకం రహదారిలోని ఆర్ఆర్ గార్డెన్స్‌లో పోలీసు కానిస్టేబుల్, ఎస్ఐ అభ్యర్థుల అవగాహన వర్క్‌షాపును నిర్వహిస్తున్నట్లు ఎస్పీ రిశాంత్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన వర్క్‌షాపులో హాజరు అయ్యే అభ్యర్థులు సంతపేటలోని ఆర్ఆర్ గార్డెన్స్‌కు ఈ నెల 17వ తేదీ ఉదయం చేరుకోవాలని ఆయన తెలిపారు

లాకర్‌లో 8 ఫోన్లు మాయం

తిరుపతి క్రైం, డిసెంబర్ 13 ప్రభాతవార్త : తిరుపతి గోవిందరాజుల స్వామి ఆలయం సమీపంలో లాకర్‌లో ఉంచిన 8 ఫోన్లు మాయం అయింది. ఈస్ట్ పోలీస్ స్టేషన్ పోలీసులు తెలిపిన వివరాలు మేరకు హైదరాబాద్ చెందిన భక్తులు సోమవారం రాత్రి తిరుమల శ్రీ వారి దర్శనానికి వెళ్తూ లాకర్‌లో 8 పోన్లు ఉంచారు. దర్శనం అనంతరం లాకర్ వద్దకు చేరుకున్నారు. తాళం తీసి చూడగా లాకర్‌లో ఉన్న 8 సెల్ ఫోన్లు మాయమయ్యాయి. భక్తులు లాకర్ నిర్వాహకులను ప్రశ్నించారు. నిర్వాహకులు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో భక్తులు ఈస్ట్ పోలీస్ స్టేషన్‌ని ఆశ్రయించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం

కరాటే మాస్టర్ కీసరం పరంజ్యోతికి 'గౌరవ డాక్టరేట్'

చిత్తూరురూరల్, డిసెంబరు 13 ప్రభాతవార్త: గత 25 సంవత్సరాలుగా పేద విద్యార్థులకు ఉచితంగా కరాటే శిక్షణ ఇస్తున్న కీసరం పరంజ్యోతికి బెంగళూరులోని భారత్ వర్చువల్ యూనివర్శిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. పరంజ్యోతికి డాక్టరేట్ రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసారు.

డప్పుల మోతతో దద్దరిల్లిన శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి, డిసెంబర్ 13 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలో మంచుకాలం నిర్వహించే ఏడు గంగమ్మల జాతర ఈసారి దేవస్థానం పాలకమండలి, ఏగుగంగమ్మల జాతర కమిటి నిర్వాహకుల సమన్వయంతో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఏడుగంగమ్మల కమిటి నిర్వాహాకులు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పిలుపుతో సుమారు వందద్రమ్ములను ఏర్పాటు చేసారు. ఒక్కసారిగా మంగళవారం మధ్యాహ్నం జాతర పిలుపు అన్నట్లు డ్రమ్ముల ప్రదర్శన జరిపారు. ఒక్కసారిగా వంద డప్పులు మోగుతుండగా కళాకారులు ఆడుతూ పాడుతూ సాగగా చూడటానికి వేయి కళ్లు చాలవన్నట్లు మారింది. ఊరేగింపును ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రారంభించారు. యువ కమిటిల చొరవను శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అభినందించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి జాతర నిర్వహణ చేపట్టారు. రెండు సంవత్సరాల పాటు కోవిడ్ నిబంధనలతో సంప్రదాయబద్ధంగా ఏకాంతంగా నిర్వహించిన జాతర ఈ ఏడాది భక్తుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నారు.

ఊరంతా సందడి: ముస్తాబులు

గతంలో లేని విధంగా ఈ ఏడాది జాతర నిర్వహణలో శ్రీకాళహస్తీశ్వరాలయం కీలకంగా మారింది. నాలుగుమాడా వీధుల్లో విద్యుత్ దీపాల కాంతితో దేదీప్యమానంగా మారింది. ఇక ముత్యాలమ్మగుడిలో కూడా ఏర్పాట్లు చేసారు. కాగా కొత్తపేట గంగమ్మకు సుమారు ఒక ఫర్లాంగు దూరం విద్యుత్ దీపాల కాంతితో ముస్తాబు చేసారు. జయరామారావువీధిలోని గంగమ్మ వద్ద ముస్తాబులు చేసారు. కాగా ఊరంతా దేవస్థానం అరటి చెట్లతో ముస్తాబు చేసారు. అలాగే గంగమ్మకు ఇష్టమైన వేపాకు తోరణాలతో ముస్తాబు చేసారు. ఇక జాతర కమిటిల నిర్వహాకులు మంగళవారం మాండూస్ తుఫాను కరుణించటంతో ముస్తాబుల్లో తలమునకలయ్యారు. ఎవరికి వారు ప్రత్యేకతను చాటుకొనుటకు పోటీలు పడుతున్నారు. దాంతో జాతరకు ప్రత్యేకత సంతరించుకుంది.

చల్లా కాలువకు గండ్లు- 150 ఎకరాల్లో ఇసుక మేట

కోట, డిసెంబర్ 13 ప్రభాతవార్త : మాండోస్ తుపాను కారణంగా కోట మండలం కర్లపూడి గ్రామం వద్ద చల్లా కాలువకు గండ్లు పడ్డాయి. దీంతో వరద ప్రవాహమంతా పొలాలపై ప్రవహించడంతో రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. గతంలో పడిన గండ్లు పూడ్చకపోవడంతో ప్రస్తుతం వర్షాలకు ఆ గండ్ల ద్వారా పంట పొలాల్లో ఇసుక మేట వేసిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుసార్లు జలవనరుల శాఖ అధికారులకు, ఎమ్మెల్యే వరప్రసాద్ దృష్టికి తీసుకెళ్లినా సమస్యను పరిష్కరించ లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

వర్షాలతో తీరని పంట నష్టం.. కొట్టుకుపోయిన రోడ్డు

రామకుప్పం, డిసెంబర్ 13 ప్రభాతవార్త : మండలంలో మాండస్ తుఫాను దెబ్బకు పంటలకు తీవ్ర నష్టం కలిగినట్లు రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా స్వీట్‌కార్న్, టమోటా, బీన్స్, మిరప తదితర పంటలు నష్టపోయినట్లు తెలిపారు. మండలంలో ఉన్న పలుమట్టి రోడ్లు బురదమయంగా మారిపోయాయి. చెరువులు, కుంటలు సైతం పూర్తిగా నిండి జలకళ సంతరించుకున్నాయి. వర్షంతో పాడి పశువులకు మేత లభించడం కష్టంగా మారింది. మరో పక్క మణీంద్రం - అత్తికుప్పం మార్గంలో దారి నీటి ప్రవాహానికి కొట్టుకుపోయింది. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించాల్సి ఉంది.

ప్రాజెక్టుల ఎక్స్‌గ్రేషియా ప్రతిపాదనలు సత్వరం సమర్పణ

- ఆర్డీఓలు, తహసిల్దారకు జెసి వెంకటేశ్వర్ ఆదేశం

చిత్తూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త: జిల్లాలో చిన్న, మధ్య తరహా ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ఎక్స్‌గ్రేషియా ప్రతిపాదనలు సత్వరం పంపాలని జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుండి మంగళవారం జెసి వెంకటేశ్వర్ చిత్తూరు, పలమనేరు ఆర్డీఓలు డాక్టర్ రేణుక, శివయ్యలతో పాటు చౌడేపల్లి, సదుం, సోమల, రొంపిచెర్ల, కుప్పం, గుడిపల్లి తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో జెసి మాట్లాడుతూ రిజర్వాయర్లు, చిన్న ప్రాజెక్టుల నిర్మాణం కోసం భూసేకరణ చేస్తున్నామని ఇందుకోసం ఎక్స్‌గ్రేషియా ప్రతిపాదనలను సత్వరం పంపాలన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి డిఎల్ఎన్‌సి సమావేశం నిర్వహించడం జరిగిందని, ఎక్స్‌గ్రేషియా ప్రతిపాదనలు సత్వరం పంపితే నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే పుంగనూరు మండలంలో ఇళ్ళ స్థలాల కోసం రాగానిపల్లి వద్ద భూసేకరణ పూర్తి చేయాలని, శ్రీకాళహస్తి పైప్స్ కంపెనీకి సంబంధించి భూముల ధరలు నిర్ణయించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే కుప్పం గుడిపల్లి మండలంలో రైల్వే లైను ఏర్పాటు కోసం భూసేకరణతో పాటు హంద్రీ-నీవా బ్రాంచ్ కెనాల్‌కు సంబంధించి భూసేకరణ పూర్తి చేసి పనులకు ఇబ్బందులు లేకుండా చూడాలని తహసిల్దార్లను ఆదేశించారు.

వరద పరివాహక ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ

ఓజిలి, డిసెంబర్ 13, ప్రభాతవార్త : తుపాను ప్రభావిత గ్రామాలైన ముంపు ప్రాంతాలను ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ కె. విజయ్‌కుమార్ మంగళవారం ఓజిలి మండలంలోని గ్రద్దగుంట, జీపి లక్ష్మిపురం, ఓజిలి జీపీ కొత్తపేట, నెమళ్లపూడి, మామిడి కాలువ తదితర గ్రామాల్లో ఆయన పరిశీలించారు. పంచాయితీల ఆధ్వర్యంలో తాగు నీటి ట్యాంకర్ల ద్వారా పంపిణీ చేసే విధానాన్ని ఆయన పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఓజిలి మండలంలోని స్వర్ణముఖి నది పరివాహక ప్రాంతాలను పరిశీలించారు. నియోజకవర్గ పరిధిలోని 48 గ్రామాల్లో 53 లక్షల వరకు వరదలకు నష్టం వాటిల్లినట్లు అంచనా వేయడం జరిగిందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని నీటి పరివాహన ప్రాంతాలలో ట్యాంకర్ల నీరు ద్వారా ప్రజలకు అందిస్తున్నారా లేదని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఈఈ ఆర్‌డబ్ల్యూఎస్ సత్తార్ హుస్సేన్, సూళ్లూరుపేట ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఎ శేఖర్, తనిఖీ ఏఈఆర్ డబ్ల్యూఎస్ ఓజిలి కె.సుమన్‌రెడ్డి, నాయుడుపేట ఎ.మనోజ్ కుమార్, పెళ్లకూరు సి.ప్రకాష్, అధికారులు, పంచాయితీ కార్యదర్శి రేణుకమ్మ, ఇంజినీరింగ్ అసిస్టెంట్ చందు, తదితరులు పాల్గొన్నారు.

రెయిన్‌బోకు కరాటేలో పతకాల పంట

రేణిగుంట, డిసెంబరు 13 ప్రభాతవార్త: ఖాన్స్ రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం హైస్కూలు విద్యార్థులు జిల్లా స్థాయి కరాటే పోటీల్లో బంగారు, వెండీ, కాంస్య పతకాలను సాధించి అందరి మన్నలు పొందుతున్నారు. బోధి ధర్మ షూట్‌రై కరాటే ఛాంపియన్‌షిప్ ఆధ్వర్యంలో తిరుపతిలో జిల్లా స్థాయి ఛాంపియన్ పోటీల్లో రెయిన్‌బో విద్యార్థులు పథకాల పంట పండించారు. జిల్లా స్థాయిలో గెలిచినందుకు గాను వీరు రాష్ట్ర స్థాయిలో పాల్గొనే అర్హతను సంపాదించారు. కరాటే మాస్టర్‌ను విద్యా సంస్థల అధినేత అతావుల్లా ఖాన్ అభినందించారు.

గంగమ్మ గర్భాలయం నిర్మాణ పనులు వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే

తిరుపతి, డిసెంబర్ 13ప్రభాతవార్త: తిరుపతి నగర గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ పున:నిర్మాణ పనుల్లో భాగంగా అమ్మవారి గర్భాలయం, చుట్టూ మండపం నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి సూచించారు. ఆలయంలో పనులు మొదలైన తరువాత త్వరగా జరగడానికి వీలైనంతమంది కార్మికులు, యంత్ర పరికరాలను సిద్ధంచేసుకోవాలని తెలిపారు. మంగళవారం ఉదయం గంగమ్మ ఆలయంలో జరుగుతున్న పనులను ఎమ్మెల్యే కరుణాకర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గోపీయాదవ్, ఇఓ ఎం.మునికృష్ణయ్యలు పలు అంశాలపై ఎమ్మెల్యేతో చర్చించారు. అనంతరం తిరుపతి పెద్దకావువీధిలోని నడివీధి గంగమ్మకు తాతయ్యగుంట గంగమ్మ ఆలయం నుంచి సారె అందించారు.

రైతులను పూర్తిస్థాయిలో ఆదుకుంటాం

- జిల్లా కలెక్టర్ హరినారాయణన్

పెద్దపంజాణి డిసెంబర్ 13 ప్రభాతవార్త : మాండూస్ తుఫాన్ ధాటికి పంటలు కోల్పోయిన రైతులను అన్నివిధాల ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ పేర్కొన్నారు. మంగళ వారం పెద్దపంజాణి మండలంలోని శంకర్రాయలపేట పంచాయతీ వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న దొరవారి చెరువు(మాడిచెరువు)ను జిల్లాకలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు ఆయుకట్టు ప్రాంతంలో ఉన్న భూముల్లో చెరువునుండి కొట్టుకు వచ్చిన మట్టి మేటలు వేస్తుండడాన్ని జిల్లా కలెక్టర్ గుర్తించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ హరినాథ్ మాట్లాడుతూ నిటి ప్రవాహం ఎక్కువ కావడంలో పంటభూములు కోతకు గురౌతూ ఇసుకు పంటపొలాల్లోకి వచ్చి మేటలు వేస్తుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని దీని నివారణకు చర్యలుతీసుకోవాలని జిల్లాకలెక్టర్‌ను కోరారు దీనిపై స్పందించిన జిల్లాకలెక్టర్ ఇసుక,మట్టి పొలాలవైపు రాకుండా,పంటపోలాలు కోతకు గురికాకుండా చెరువువద్ద రక్షణ గోడలు నిర్మించేలా సంబందిత అధికారులకు తగు ఆదేశాలుజారీ చేస్తామన్నారు. పంటలు కోల్పోయిన రైతులకు అన్నివిధాలా ఆదుకోవడంతో పాటు ప్రభుత్వంనుంచి సకాలంలో పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే వ్యవసాయ,ఉద్యానవన అధికారులు తుఫాను ధాటికి దెబ్బతిన్న పంటలను క్షత్రస్థాయిలో పరిశీలించి పంటనష్టాన్ని అంచనా వేస్తున్నారన్నారు. తుఫాను ప్రభావం మరో ఒకటి,రెండురోజులు ఉండనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హనుమంతు నాయక్, ఎంపిడీఓ భాస్కర్,ఎస్సై స్వర్ణ తేజ, మండలస్థాయి అధికారులతోపాటు వైకాపా మండల కన్వీనర్ బాగారెడ్డి,వైస్ ఎంపీపీ జి.డి.బాబు, పలమనేరు మార్కెట్ కమిటి డైరక్టర్ సురేష్,రైతులు పాల్గొన్నారు.

సచివాలయానికి వీడిన గ్రహణం - వార్త ప్రభావం

పెద్దపంజాణి డిసెంబర్ 13 ప్రభాతవార్త : పెద్దపంజాణి మండల కేంద్ర సచివాలాయానికి గ్రహణం వీడింది ఈ నెల 12న ప్రభాత వార్త లో వచ్చిన "కూలేందుకు సిద్ధంగా వున్న సచివాయ భవనం, అధ్వాన్నస్థితిలో మండల కేంద్ర సచివాలయం "శీర్షికపై మండల స్థాయి అధికారులు పాలకులు కదిలారు మంగళవారం సర్పంచ్ అఖిలాజాఫర్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు సచివాలయ ప్రాంగణంలోని చెత్తను తొలగించడంతోపాటు కాలువను శుభ్రంచేసి కార్యాలయబోర్డును సైతం నూతనంగా ఏర్పాటు చేసారు. నూతన సచివాలయభవనం త్వరలో పూర్తిచేస్తామని సైతం అధికారులు,పాలకులు తెలిపారు.

శ్రీవేంకటేశ్వర వైభవమ్ ప్రవచనం

తిరుపతి, డిసెంబర్ 13ప్రభాతవార్త: శేషాచలంలోని వేంకటాచలం కొండపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి వైభవాన్ని ప్రవచన కర్త గరికపాటి రమేష్‌బాబు వివరించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ ప్రవచనాలు వివరించిన గరికపాటి రమేష్‌బాబును రాయలసీమ రంగస్థలి కళాసంస్థ చైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, కెఎన్ రాజ, వెంకటరామయ్య, కోకిల, సుబ్రమణ్యంరెడ్డి తదితరులు జ్ఞాపికతో సన్మానించారు.

నెల జీతం కోసం అడుక్కొనే స్థితి

- డిఇఓ కార్యాలయం ఎదుట ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల నిరసన

చిత్తూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త: నెల జీతం కోసం ఉపాధ్యాయులు అడుక్కొనే స్థితికి ప్రస్తుత